నవతెలంగాణ
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం 29 ఏప్రిల్ 2023



చిగురిస్తున్న కోనోకార్పస్ మొక్కలను తొలగింపు

నవతెలంగాణ-బెజ్జంకి

'మళ్లీ చిగురిస్తున్న ముప్పు' అనే శీర్షికన శుక్రవారం నవతెలంగాణ పత్రికలో ప్రచురితమైన వార్తకు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి స్పందించారు. మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డు మధ్యలో చిగురిస్తున్న కానోకార్పస్ మొక్కలను గ్రామ పంచాయతీ సిబ్బందితో తొలగించారు. పంచాయతీ కార్యదర్శికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజారోగ్యానికి ముప్పుగా వాటిల్లుతున్న కోనోకార్పస్ చెట్లను పూర్తి స్థాయిలో తోలగించేల సత్వర చర్యలు చేపట్టాలని విన్నవించారు.

నవతెలంగాణ స్పందన



నిజాంపేట పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించిన ఎస్పీ

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని శుక్రవారం సందర్శించి.. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అదేవి ధంగా క్రైమ్ వచ్చి చాలా తక్కువగా ఉన్న పోలీస్ స్టేషన్ లలో జిల్లాలో ఇదొక్కటి అన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి,రామాయంపేట సీఐ చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక ఎస్సై శ్రీనివాస్ రెడ్డి,ఏఎస్ఐ ప్రతాప్,లక్ష్మి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దేశానికి ఆదర్శం తెలంగాణ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్ చెరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 62 లక్షల రూపాయల చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద తల్లిదండ్రులకు ఆడపిల్లల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. అవినీతికి తావు లేకుండా పూర్తి పారదర్శకతతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, తహసిల్దార్ పరమేశం, ఎంపిడిఓ బన్సిలాల్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు వెంకటొరెడ్డి, నారాయణరెడ్డి, రాజ్ కుమార్, కృష్ణ యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకటొరెడ్డి, అఫ్జల్,అంతిరెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-జహీరాబాద్

నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదాల గుర్తింపు ప్రాంతాలను పరిశీలించి.. వాటి వద్ద ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను డీఎస్పీ రఘు ఆదేశించారు. జహీరాబాద్ పట్టణంలోని అల్గోల్ క్రాస్‌రోడ్ వద్ద బైపాస్ నుంచి వెళ్లే ప్రాంతంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరగడంతో ప్రాణనష్టంతో పాటు ఆస్తి నష్టం కూడా జరుగుతుందని.. కాబట్టి అక్కడ జహీరాబాద్ నుంచి వెళ్లే రోడ్డు, భారత్‌నగర్ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసేందుకు ఎల్‌అండ్‌టి అధికారులను ఆదేశించిన ట్టు తెలిపారు. బైపాస్ అప్రోచ్ రోడ్డు ప్రస్తాపూర్ నుండి వచ్చే వాహనాలకు రోడ్డు పక్కన ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలని సూచించినట్టు చెప్పారు. దీంతోపాటు చిరాక్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్వార్, జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హుగ్గెల్లి, కోహిర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దిగ్వాల్ ప్రాంతాలలో కూడా రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకునేందుకు ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్, ఎల్‌అండ్‌టి అధికా రులకు సూచించామన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వివిధ శాఖల అధికారులతో కలసి ముందస్తు చర్యలను చేపడుతున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ ఎస్సై శ్రీకాంత్‌తో పాటు ఎల్‌అండ్‌టి అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఆయా పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలు పాల్గొన్నారు.



పంట రుణాలకు అదనంగా.. రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా రైతులందరూ వారి ప్రైవేట్ అప్పులు తీర్చుకోడానికి పంట రుణాలకు అదనంగా రుణాలు మంజూరు చేయాలని సంబంధిత బ్యాంకులలో దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మారెడ్డి రామలింగారెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బ్యాంకుల నుంచి సరిపోను రుణాలు లభించక, ప్రైవేట్ అప్పుల బారిన పడి అధిక వడ్డీ భారంతో నష్టపోతున్న రైతులు.. వారి ప్రైవేట్ అప్పు తీర్చుకోడానికి పంట రుణాలకు అదనంగా రుణాలు మంజూరు చేయాలని వారి సంబంధిత బ్యాంకులో వెంటనే ధర ఖాస్తు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత కొన్నేండ్లుగా దేశంలోని అన్ని బ్యాంకులకు 'ప్రైవేట్ అప్పుల బారిన పడిన రైతులకు మొదటి ప్రాధాన్యతతో దీర్ఘకాలిక రుణాలు మంజూరు చెయ్యాలి' అని ఆదేశాలు ఇచ్చినప్పటికీ, మన రాష్ట్రంలో ఒక్క బ్యాంక్ కూడా ఇలాంటి రుణ మార్పిడి రుణాలు మంజూరు చేయట్లేదని.. తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వాజ్యం 269/2018 వేసి అవసరమున్న రైతులందరికీ రుణాలు మంజూరు అయ్యేవిధంగ ఉత్తర్వులు పొందారన్నారు. ఆర్బిఐ మార్గదర్శకాలు, రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం మన రాష్ట్రం లోనే మొదటి సారిగా ప్రైవేట్ అప్పుల తీర్చు కోడానికి ఎస్బిఐ ఇస్మాయిల్ ఖాన్ పెట్ బ్రాంచ్ - 8 మంది రైతులకు, శుక్రవారం సంగారెడ్డి బ్రాంచ్ ఇద్దరు రైతులకు రుణ మార్పిడి రుణాలు ప్రైవేట్ అప్పులు తీర్చుకోడానికి మంజూరు చేశారని తెలిపారు. ఇలాంటి రుణ మార్పిడి రుణాలు అవసరమున్న సిద్దిపేట జిల్లా రైతులందరూ వారి సబందిత బ్యాంకులలో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. బ్యాంకులో దరఖాస్తు నమూనా కొరకు మరియు ఈ విషయంలో అనుమానాల నివృత్తి కొరకు 9949233908, 9347580252 , 9701747582, 9849063857 , 7780188947, 9000414652 ఈ నంబర్లను సంప్రదించగలరని సూచించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, రాజ నర్సయ్య, మోతు లక్ష్మయ్య, నక్కల చంద్రారెడ్డి, పాతూరి వెంకట్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

కేసీఆర్ తాతయ్య మా అమ్మనాన్నలను వెంటనే రెగ్యులరైజ్ చేయండి



నవతెలంగాణ-ములుగు

పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెలో ఇద్దరు చిన్నారులు ప్రదర్శించిన పక్లార్డు అందరినీ ఆకర్షించింది. ములు గు మండలంలో జూనియర్ కార్యదర్శులు తమ రెగ్యులరైజ్ విషయమై శుక్రవారం సమ్మె చేపట్టారు. అందులో భాగంగా ఇద్దరు చిన్నారులు.. 'కేసీఆర్ తాత మా అమ్మా నాన్నలను వెంటనే రెగ్యులరైజ్ చేయండి. నేను నాలుగు నెలల వయస్సు నుంచి మా అమ్మతోపాటు డ్యూటీ చేస్తున్నాను' అని చిన్నారులు ప్లకార్డు ప్రదర్శించారు. దీంతో ఈ ప్లకార్డు అందరిని ఆకర్షించింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమను రెగ్యులరైజ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు కోరుతున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు యం.సతీష్ రెడ్డి, సెక్రెటరీ బాల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లేవీ..?

ఎమ్మెల్యేలు టైం ఇయ్యట్లేదని ప్రారంభించని వైనం



- పోగుబడిన ధాన్యం రాసులు...వర్షాలకు తడుస్తున్న వైనం
- అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతుల అరిగోష
- తార్పాలిన్లు, పట్టాల్లేవు...ఆరుబయటే కేంద్రాల నిర్వాహణ
- కేంద్రాలన్నీ ఒకే రోజు ప్రారంభించి ధాన్యం కొనుగోళ్లు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

యాసంగీ వరి కోతలు జోరుగా సాగుతున్నాయి. కోతలకు ముందే అకాల వర్షాలు కురుస్తుండడంతో తీవ్ర నష్టం వాటిల్లుతుంది. పొలాల్లో పంట ఉంటే వర్షాలకు నష్టపోతుందనే భయంతో రైతులు హార్వేస్టార్లతో కోతలు కోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెస్తున్నారు. అధికారులు ప్రకటించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాసులు పోగుబడిపోయాయి. వర్షాలకు ధాన్యం తడుస్తూ వరదనీటిలో కొట్టుకుపోతుంది. వాతావరణ పరిస్థితుల్ని బట్టి ఒకే రోజు కేంద్రాల్ని ప్రారంభించి కొనుగోళ్లు చేయాల్సి ఉండగా ఎమ్మెల్యేలు, వీఐపీలు సమయం ఇవ్వడంలేదనే పేరుతో అధికారులు కేంద్రాల్ని ప్రారంభించడంతో జాప్యం చేస్తున్నారు. అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిని అన్నధాత అరిగోష పడుతున్నారు.

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో ధాన్యం అమ్ముకునేందుకు రైతులు కొనుగోలు కేంద్రాలకు తెస్తున్నారు. పగటి పూట వర్షాలు పడని సమయం చూసి రైతులు వరి పైర్లను హార్వేస్టార్లతో కోయిస్తున్నారు. ధాన్యాన్ని వెనువెంటనే ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకు చేరుస్తు న్నారు. వర్షాలు కురియకపోతే దాన్యాన్ని ఆరబోసుకోవడం, మార్కెట్‌కు ధాన్యం తెచ్చిన రైతులకు టోకెన్లు ఇచ్చి సీరియల్ ప్రకారం కాంటా వేయడం జరుగుతుంది. కాస్త ఆలస్యమైనా రైతులకు పెద్దగా నష్టం ఉండదు. ప్రస్తుతం వరి కోతల సీజన్‌కు ముందు నుంచే భారీ అకాల వర్షాలు కురుస్తున్నాయి. వడగండ్ల వానలతో వరిపైర్లు నేలవాలిపోవడం, ధాన్యం రాలిపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. అందుకే రైతులు పైరు కాస్త పచ్చిక ఉన్నప్పటికీ కోత కోసి ధాన్యాన్ని మార్కెట్‌కు తెస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వరి కోత పనులు జోరుగా సాగుతున్నాయి. ఆ మేరకు ధాన్యం కూడా కొనుగోలు కేంద్రాలకు ఏ రోజుకారోజే వస్తుం ది. కొనగోలు కేంద్రాలు నిర్వహించే స్థలమంతా ధాన్యపు రాసు లతో నిండిపోతున్నాయి. అయినా ప్రకటించిన ధాన్యం కొను గోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు నష్టపోతున్నారు.

టార్పాలిన్లు, పట్టాల్లేక తడుస్తున్న ధాన్యం..



కొనుగోలు కేంద్రాల్లో పోస్తున్న ధాన్యం రాసులు వర్షాలకు తడుస్తున్నాయి. వరద నీటిలో ధాన్యం కొట్టుకుపో తుంది. ధాన్యం రాసులపై కప్పేందుకు తార్పాలిన్లు, పట్టాల్ని రైతులకు సబ్సిడీపై సరఫరా చేయాలి. ప్రతి ఏటా సబ్సిడీపై ఇస్తున్నామి చెబుతున్నా అవి రైతులకు చేరట్లేదు. ఒకటి రెండు సీజన్లు కాగానే అవి చినిగి పాడవుతున్నాయి. మూడు జిల్లాల్లోనూ సరిపడ తార్పాలిన్లు లేక రైతులు ఆరుబయట ధాన్యం పోసుకుని నష్టపోతున్నారు. తేమ లేకుండా ధాన్యాన్ని ఆరబోసేందుకు వేడి వాతావరణం ఉండట్లేదు. ప్యాన్లు పెట్టి ఆరబోసుకునేందుకు వీలుగా వాటిని కూడా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెటింగ్, ఇతర శాఖల పరిధిలో ఉన్న మార్కెట్ యార్డులు, షెడ్లల్లో ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

1036 కేంద్రాల ద్వారా కొనుగోళ్లకు ఏర్పాట్లు..

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా యాసంగీ సీజన్ వరి కోతలు షురూ అయినందున అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలు చేసేందుకు 1036 కేంద్రాలను పెట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఎక్కడెక్కడ కేంద్రాలు పెడుతున్నారనేది అధికారులు ప్రకటించారు. సంగారెడ్డి జిల్లాలో 209 ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెట్టాలని గుర్తించి ప్రకటించారు. ఇప్పటి వరకు కేవలం 10 కొనుగోలు కేంద్రాల్ని మాత్రమే ప్రారంభించారు.

జిల్లా	కొనుగోలు కేంద్రాల సంఖ్య	ప్రారంభించినవి
సంగారెడ్డి	209	10
సిద్దిపేట	416	40
మెదక్	411	115
మొత్తం	1036	165

జిల్లా వ్యాప్తంగా ధాన్యం మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. అధికారులు మాత్రం వర్షాలు కురుస్తున్నాయని, ఎమ్మెల్యేలు, వీఐపీలు సమయం కుదరట్లేదని చెప్పి కేంద్రాల్ని ప్రారంభించట్లేదు. సిద్దిపేట జిల్లాలో 416 కొనుగోలు కేంద్రాలు పెట్టాల్సి ఉంది. ఇక్కడ కూడా 40 వరకే కేంద్రాల్ని షురూ చేశారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా ధాన్యం అధికంగా పండే అవకాశముంది. అందుకే ఇక్కడ కూడా 411 ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని పెట్టాలని నిర్ణయించారు. జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 115 మాత్రమే ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కేవలం 165 ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని మాత్రమే ప్రారంభించారు. మిగతా 871 కొనుగోలు కేంద్రాలు ఇప్పటికీ షురూ కాలేదు.

ఒకే రోజు ప్రారంభిస్తే పోలే..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వరి కోతల పనులు జోరుగా సాగుతున్నందున ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రకటించిన 1036 ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని ఒకే రోజు ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య ప్రజాప్రతినిధులు సమయం ఇచ్చినప్పుడే ప్రారంభించాలని అధికారులు ఎదురు చూస్తుండడం సరైంది కాదని రైతు సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, ఇతర ప్రజాప్రతినిధులు ఎక్కడికక్కడ కొనుగోలు కేంద్రాల్ని ప్రారంభించాలని కలెక్టర్ల స్థాయిలో ప్రకటిస్తే రైతులకు మేలు జరుగుతుందని పలువురు కోరుతున్నారు. సాధారణ వాతావరణ పరిస్థితులున్నప్పుడు కాస్త ఆలస్యంగా కొనుగోలు షురూ చేసినా ఇబ్బంది ఉండేది కాదు. ప్రస్తుతం రోజూ రాత్రిపూటే కాదు పగలు కూడా భారీ వడగండ్ల వర్షాలు కురుస్తున్నాయి. వరి పైర్లు దెబ్బతింటున్నందున రైతులు కోత కోసి ధాన్యాన్ని మార్కెట్‌కు తెస్తున్నందున వెనువెంటనే కొనుగోలు చేసేందుకు వీలుగా అన్ని కేంద్రాల్ని ఒకటి రెండు రోజుల్లో ప్రారంభించి కొనుగోళ్లలో వేగం పెంచాలి.

కొనుగోళ్లు వేగం చేయాలి



ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి. వీఐపీల కోసం కాకుండా ఒకే రోజున అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి. రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటా వేసి రైస్ మిల్లులకు తరలించాలి. ఇప్పటికే వర్షాల వల్ల పంటంతా నేలపాలైంది. కొద్దిపాటి ధాన్యం చేతికొస్తే దానిని అమ్ముకునే వీల్లేకపోవడం వల్ల వర్షాల వల్ల తడిసి రంగుమారి నష్టమేర్పడుతుంది. తడిసిన ధాన్యానంతా కూడా మద్దతు ధరకే కొనుగోలు చేయాలి. కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాల్ని పరిశీలించి వేగం పెంచాలి. లేని పక్షంలో రైతుల్ని సమీకరించి ఆందోళనలు చేయాల్సి వస్తది.

– గొల్లపల్లి జయరాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

రైతులు అధైర్య పడొద్దు ఆదుకుంటాం

- మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తాం
- ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కౌల్దారం

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని.. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర చెల్లించి ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి అన్నారు. కౌల్దారం మండలంలోని వివిధ గ్రామాల్లో సహకార సంఘాలు ఐకెపి కేంద్రాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం వారు లాంచనంగా ప్రారంభించారు. అనంతరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరాలను గుర్తించి రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ఉండేందుకు సరైన మద్దతు ధర కల్పించి ఆదుకుంటుందన్నారు. అందుకోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరబోయిన మంజుల కాశీనాథ్, జడ్పీటీసీ ముత్యంగారి మేఘమాల సంతోష్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగ రమేష్ కుమార్, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్, గౌడ సంఘం మండల అధ్యక్షులు గజిని వెంకట్ గౌడ్, నాయకులు నరేందర్ రెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్, ఏపిఎం దైవ సుశీల్వ, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పిఎసిఎస్ చైర్మన్లు, సీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

మనిషి మనిషిగా చూడని మనువాదాన్ని బొంద పెడతాం

- రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమాలు చేయడమే పూలే అంబేద్కర్లకు నివాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యం, ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య



నవతెలంగాణ-మెదక్‌టౌన్

మనువాదం యావత్ మానవాళికి ప్రమాదకరమని.. మనిషని మనిషిగా చూడని మనువాదాన్ని బొంద పెట్టాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యం, ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య పిలుపునిచ్చారు. రాజ్యాంగ రక్షణ ద్వారా మనువాదాన్ని ప్రతిఘటించాలని.. భారతదేశ సామాజిక విప్లవానికి సారథులుగా నిలిచిన మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యాలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహనీయుల జన జాతర కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ద్వారక గార్డెన్స్‌లో జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ.. మనువాదానికి భారత రాజ్యాంగానికి మధ్య దేశంలో ఒక అంతర్యుద్ధం కొనసాగుతున్నదన్నారు. మనువాదం అన్ని రకాల అసమానతలకు మూల కారణమైతే భారత రాజ్యాంగంలో మొదటి పేజీలోనే చట్టం ముందు అందరూ సమానులే అని పేర్కొనబడిందన్నారు. నూటికి 50 శాతం మందిగా ఉన్న మహిళలను మనువాదం ఏనాడు మనుషులుగా గుర్తించలేదన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహిళా హక్కుల కోసం హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టినప్పటికీ మనువాద భావజాలం ఉన్న వ్యక్తులు దానిని వ్యతిరేకిస్తే కేంద్ర క్యాబినెట్ మంత్రి పదవికి రాజీనామా చేసి బయటికి వచ్చారన్నారు. మనువాద పాలకులు అనుసరిస్తున్న విధానాల మూలంగా హరించబడుతున్న రాజ్యాంగ హక్కులను రక్షించుకోవడానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి సర్కార్ అనుసరిస్తున్న విధానాలు రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి దోహదం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లను సమాధి చేస్తుందన్నారు. బీసీ ప్రధాని అని గప్పాలు కొట్టిన బీజేపీ నేతలు ఎందుకు బీసీ కుల గణన చేపట్టడడం లేదని ప్రశ్నించారు. రాజ్యాంగ రక్షణ కోసం రాజకీయాలకతీతంగా ఐక్య ఉద్యమం చేపడుతామన్నారు. అనంతరం అడివయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో, జిల్లాలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు, లైంగిక వేధింపులు పెరిగాయని మండిపడ్డారు. కెవిపిఎస్ పోరాట ఫలితంగా ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ వచ్చిందని గుర్తుచేశారు. జస్టిస్ పునయ్య కమిషన్ సిఫార్సులు వచ్చినయన్నారు. కులవివక్ష పై ప్రతిఘటన ఉద్యమాలు చేయాలన్నారు. దేవాలయ ప్రవేశం చేపించిన చరిత్ర కెవిపిఎస్ కు ఉందని అన్నారు. ప్రైవేట్ రంగంలో రిజ్వేషన్ల అమలు చేయాలని డిమాండ్ చేశారు. మనువాద ముసుగులో కేంద్ర ప్రభుత్వం పరిపాలన చేయాలని చూస్తుందని అన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను భిన్నంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. పౌరహక్కుల దినం ఎందుకు జరపడం లేదని ప్రశ్నించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ. మల్లేశం మాట్లాడుతూ.. దేశంలో మోడీ అధికారంలోకి వచ్చాక సామాజిక న్యాయానికి తూట్లుపొడుస్తుందని మండిపడ్డారు. మహనీయులు అనేకమంది పోరాటాలు నిర్వహించి సాధించుకున్న కార్మిక చట్టాలు, సామాజిక చట్టాలను ప్రభుత్వం నిర్వీర్యం చేసి మనువాదని తేవాలని కుట్రపనుతుందన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని కపడుకోవడంకోసం, దేశాన్ని రక్షించుకోవడం కోసం కమ్యూనిస్టులు, అంబేద్కర్ వాదులు కలిసి పనిచేయలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సంజీవ, ఎమ్మార్పీఎస్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బాలరాజు, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు సంజీవులు, జై భీమ్ సంఘం జిల్లా అధ్యక్షులు పాతురి రాజు, యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి పద్మారావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నరసమ్మ కోశాధికారి బస్వరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. మల్లేశం, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బైల్పాటి గణేష్, రిటైర్ టీచర్ రామస్వామి , కెవిపిఎస్ జిల్లా మాజీ కార్యదర్శి కడారి నాగరాజు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లచ్చగౌడ్ , ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతు , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సమేల్, మురళి, బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు సురేష్, ఐద్వా జిల్లా నాయకులు గీత, ఎన్పీఆర్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆగమయ్య, వివిధ గ్రామాల నుండి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం



నవతెలంగాణ-దౌల్తాబాద్

నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మండల పరిధిలోని తిర్మలాపూర్‌గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రతేక పూజలు నిర్వహించి గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శక్తి కేంద్రం సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హైమద్‌నగర్ నుంచి తిర్మలాపూర్ మీదుగా వడ్డేపల్లి వరకు వీలైనంత త్వరగా రోడ్డు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించించారు. టెండర్ పూర్తయిన పనుల జాప్యంపై అగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీ భవనం వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించి పనులు జాప్యానికి కారణం అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ భవన పనులు వెంటనే ప్రారంభించాలని కాంట్రాక్టర్‌ని ఆదేశించారు. గ్రామంలో తన దృష్టికి తీసుకువచ్చిన 11 కేవీ విద్యుత్ సమస్యపై విద్యుత్ అధికారులతో మాట్లాడి.. అవసరమైతే తన సొంత ఖర్చులతో 11 కెవి విద్యుత్ తీగలను ఇండ్ల మధ్యలో నుండి షిఫ్టింగ్ చేయిస్తానని హామీ.గ్రామంలో నిరుపయోగం ఉన్న బావిని తన సొంత ఖర్చులతో త్వరలోనే పూడ్చి వేస్తామని హామీ ఇచ్చారు. తిర్మలాపూర్ నుండి కోనాపూర్ వెళ్లే రోడ్డు మరమ్మతులు త్వరలోనే చేపిస్తానన్నారు. అనంతరం మండల కేంద్రంలోని దుర్గామాత ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.మండల పార్టీ అధ్యక్షుడు కిషన్,సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, రామ స్వామి గౌడ్, గద్దమీది స్వామి, ముత్యాల శ్రీను, భాను, సత్యనారాయణగౌడ్, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఐటియుతోనే చారిత్రాత్మక వేతన ఒప్పందాలు

- టీఐడీసీలో సీఐటీయూనే గెలిపించాలి
- గేటు మీటింగ్‌లో చుక్క రాములు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

సీఐటీయూతోనే చారిత్రాత్మక వేతన ఒప్పందాలు జరుగుతాయని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. టీఐటీడీ కార్మిక ఎన్నికల్లో సీఐటీయూనే గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కాజిపల్లిలోని టీఐడీసీ పరిశ్రమలో శుక్రవారం ఎన్నికల గేటు మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చుక్క రాములు హాజరై మాట్లాడారు. అనేక పరిశ్రమల్లో మంచి వేతన ఒప్పందాలు చేయడంతో పాటు కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పించడం సీఐటీయూతోనే సాధ్యమైందన్నారు. టీఐడీసీలో కూడా గతంలో మూడు మంచి వేతన ఒప్పందలు చేసిన చరిత్ర తమకే ఉందన్నారు. ఉద్యోగ భద్రత కూడా సీఐటీయూ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. వచ్చే కాలంలో పరిశ్రమలో వేతన ఒప్పందం, ఇతర సౌకర్యాలు అన్ని సాధించి పెడతామని.. అందుకు సీఐటీయూనే గెలిపంచాలని కోరారు. బీఎంఎస్ కార్మిక చట్టాల మార్పునకు సహకరిస్తున్నదని.. కాబట్టి బీఎంఎస్‌ను ఓడించాలన్నారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య, యూనియన్ జనరల్ సెక్రెటరీ భాస్కర్ రెడ్డి, కిర్బీ వి ఎస్ రాజు, న్యూలాండ్ శ్రీధర్ రావు, పీపీఎల్ మధుసూదన్ రెడ్డి, టిఐడీసి నాయకులు వెంకటేశ్వరరావు, శ్రీకాంత్‌రెడ్డి, ప్రభాకర్, యాదయ్య తదితరులు మాట్లాడుతూ.. కార్మికులు సీఐటీయు నే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు, ఏదైనా సీఐటీయూ ద్వారానే సాధ్యమన్నారు.



తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- అధికారులు పంటనష్టంపై క్షేత్రస్థాయి పరిశీలన చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని.. నష్టపోయిన పంటకు ఎకరాకు రూ.25వేల చొప్పున నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. సంగారెడ్డి కేకే భవన్‌లో శుక్రవారం జరిగిన సీపీఐ(ఎం) కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. అకాల వర్షంతో నష్టపోయిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. దెబ్బతిన్న పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. గత 4-5 రోజుల నుండి అకాల వర్షాలు రావడంతో రైతులు సాగుచేసిన వరి, మామిడి, మొక్క జొన్నతో పాటు వివిధ రకాల పంటలు దెబ్బతిని పూర్తిగా నష్టపో యాయన్నారు. రాష్ట్రంలో అనేక చోట్లా రైతులు వరి, మామిడి, మొక్క జొన్న తదితర పంటలను లక్షలాది రూపాయలు వెచ్చించి సాగు చేశారన్నారు. సాగు చేసిన పంటలన్నీ పూర్తిగా నష్టపోయి లక్షలాది రూపాయలు రైతులు నష్టపోయారన్నారు. అనేక చోట్ల ఆస్తినష్టం కూడా జరిగిందన్నారు. తక్షణమే నష్టాల గణాంకాల పూర్తి వివరాలను సేకరించి, నష్టపోయిన రైతులకు జాప్యం లేకుండా పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డులో సైతం కనీస సౌకర్యాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కమిటీ సభ్యులు యాదవరెడ్డి, నర్సింలు, నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.


సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-న్యాల్కల్

సేంద్రీయ ఎరువుల వాడకంపై మండలంలోని వడ్డి గ్రామంలో రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీడీఎస్ కే.వీ.కే శాస్త్రవేత్త రమేష్.. ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, పంచగవ్య తయారీ విధానం, పంచగవ్యలో ఉండే పోషకాలు, ఎంత మోతాదులో వాడాలి, నిలువ కాలం, ఏ సమ యంలో వాడాలి అని ఆచరణాత్మక ప్రదర్శన చేసి చూపించారు. అనంతరం శాస్త్రవేత్త ఏస్.స్నేహాలత.. సేంద్రియ పద్ధతుల్లో చీడ పీడలను నివారించే దశపర్ని కషాయం తయారీ విధానం, ఎంత మోతాదులో వాడాలి, ఎప్పుడు వాడాలి అనేది అవగాహన కల్పించారు. దీంతో పాటు ఆకుమచ్చ తెగులును నివారించడానికి పుల్లటి పెరుగు ద్రావణం మరియు ఎండు తెగులును తట్టుకోవడానికి ట్రైకోడర్మ విరిడి తో విత్తన శుద్ధి, భూమిలో పెంట ఎరువుతో వేసి నివారించే పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డీడీఎస్ స్టాఫ్ లయ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, సంఘం సూపర్ వైజర్ వినయ్‌కుమార్, నర్సమ్మ, అల్గోల్ నర్సమ్మ, 40 మంది మహిళా రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
శనివారం 29 ఏప్రిల్ 2023



సదాశివపేటలో సీపీఆర్‌పై అవగాహన



నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సహకారంతో సదాశివ పేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో కార్డియోపల్మనరీ రిససిటేషన్ (సీపీఆర్) అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించినట్టు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తాడేపల్లి పతాంజలి తెలిపారు. సీపీఆర్ చేస్తున్నప్పుడు చేయాల్సిన మరియు చేయకూడని పనులపై ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించారు. కాలేజ్ హెల్త్ క్లబ్ కన్వీనర్ మరియు ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.పద్మ మాట్లాడుతూ.. సీపీఆర్ అందుబాటులో లేక చాలామంది చనిపోతున్నారన్నారు. సీపీఆర్ గురించి అవగాహన ఉంటే.. వారి ప్రాణాలను కాపాడవచ్చు అన్నారు. ముఖ్య వక్త శ్రీరామ్ సుధాకర్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరికైనా ప్రమాదం సంభవిస్తే.. మొదటగా 108కి డయల్ చేయాలన్నారు. అనంతరం వ్యక్తి స్పృహలో ఉన్నారా లేదా అనే విషయాన్ని గుర్తించలన్నారు. గుండె కొట్టుకోవడం ఆగిపోతే.. సీపీఆర్ చేసి ప్రాణాలను కాపాడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి సిద్ధమైన 'డబుల్' ఇండ్లను పరిశీలించిన ఆర్డీఓ



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేటలో మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా నేడు ప్రారంభం కానున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను ఆర్డీఓ నగేశ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి వచ్చే సమయానికి అన్ని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, జున్ను, సామి, తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఆర్ఐ గణేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ-ఝరాసంగం

భారీ వడగండ్ల, అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని టీపీసీసీ నాయకులు వై.నరోత్తం అన్నారు. మండలంలోని బిడకన్నే గ్రామంలో గురువారం సాయంత్రం కురిసిన వడగండ్ల వాన, ఈదురుగాళ్లకు దెబ్బతిన్న మామిడి పంటతోపాటు మొక్కజొన్న, నీళ్లజొన్న పంటలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు, ఎరువులు అప్పులు చేసి పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు.. సరిగ్గా పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలతో నష్టపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే గుర్తించి వారికి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇండ్లు కూలిపోయిన వారికి నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఆయన వెంట నాయకులు మహ్మద్ యూసుఫ్,అమీస్,ఖదీర్ తదితరులు ఉన్నారు.

శ్రీహరికి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



నవతెలంగాణ-హత్నూర

సీనియర్ పాత్రికేయులు, హత్నూర మండలం గుండ్ల మాచూర్ గ్రామానికి చెందిన శ్రీహరికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సేవా పురస్కార్ అవార్డు వరించింది. ఈ సందర్భంగా మండల పాత్రికేయుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆయనకు పూలమాలతో శాలువా కప్పి ఘనంగా సన్మాన కార్యక్రమం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత శ్రీహరి మాట్లాడుతూ శ్రీ కల నిలయం కల్చర్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో చేసినటువంటి సేవా కార్యక్ర మాలకు గుర్తింపుగా ఈ అవార్డు అందించిన సంస్థ ప్రతినిధులకు, నాతోటి సహచర పాత్రికేయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హత్నూర మండల పాత్రికేయ మిత్రబృందం పాల్గొన్నారు.

పులిలంకలో పాస్టర్లుకు ఘన సన్మానం



నవతెలంగాణ-న్యాల్‌కల్

నారాయణఖేడ్‌లో జీవము సభలు ముగించుకొని పులిలంకలోని బెతస్తా ప్రార్థన మందిరానికి విచ్చేసిన తెలంగాణ లోనే ప్రఖ్యాతిగాంచిన పాస్టర్ ప్రవీణ్ మరియు సిస్టర్ షారోన్ తో పాటు వారి కుటుంబాన్ని న్యాల్‌కల్ మండల యవస్తులు ఘనంగా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రశాంత్ బెంచిమెన్, వినోద్ కుమార్, పోతుల మాజీ సర్పంచ్ శ్రీనివాస్, డాక్టర్ అశోక్, రంజిత్, రాజు, నర్సింలు నవీన్ వారి బృందం పాల్గొన్నారు.

రావూస్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అనుమతులు లేకున్న పదో తరగతి వరకు రావుస్ స్కూల్స్ వారు అడ్మిషన్లు తీసుకుంటున్నారని.. వెంటనే జిల్లాలోని రావూస్ స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాశాఖ సూపరింటెండెంట్ సురేఖకి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐజిల్లా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా కొత్లాపూర్‌లో, జహీరాబాద్, సదాశివపేటలో రావుస్ స్కూల్స్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారన్నారు. అసలు పర్మిషనే లేకుండా సిబిఎస్ పేరుతో విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు రూ.75 వేలు ఫీజు తీసుకుంటున్నారన్నారు. కాబట్టి సదరు స్కూల్స్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రాజు, శ్రీకాంత్, నవీన్, అనిల్, కవిత తదితరులు పాల్గొన్నారు

జ్యోతిష్యాలయం ప్రారంభ పూజ వేడుకలో సంజీవరెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్

మున్సిపల్ కేంద్రంలోని కట్ట మైసమ్మ గుడి దగ్గర శుక్రవారం జరిగిన మహతి జ్యోతిష్యలయం ప్రారంభ పూజ వేడుకలో టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోల సంజీవరెడ్డి పాల్గొని గురురాజా శర్మకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన్ను శాలువా, పూలమాలతో సత్కరించారు. అలాగే శర్మ సంజీవరెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మణ్ సెట్, రాజు సెట్, సాయిలు పటేల్, డా.చౌదరి, నర్సింహా రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్షంతో మొక్కలు దగ్ధం



నవతెలంగాణ-కంగ్టి

మండల పరిధిలోని సక్కలీర్థ్ శివారులోని ఫారెస్ట్‌లో నాటిన వేప మొక్కలు నిప్పంటుకుని కాలిపోయాయి. అధికారుల నిర్లక్ష్యంతోనే మొక్కలు కాలిపోయాయని మండల దళిత నాయకులు బొర్ర శంకర్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2018-19లో తడ్కల్ బీట్లో గల చాప్టా, సుక్కల్ తీర్థ్ ఫారెస్ట్ భూముల్లో రూ.కోట్లు వెచ్చించి మర్రి, వేప, జావి చెట్లను నాటారన్నారు. అయితే అప్పడినుంచి వాటిని రక్షనను ఎవరూ పట్టించుకోలేదన్నారు. డీఎఫ్ఓ పర్యవేక్ష కూడా లేకపోవడంతోనే కోట్లు వెచ్చించి నాటిన మొక్కలు కాలిపోయాయని శంకర్ ఆరోపించారు. కోట్ల రూపాయల ప్రభుత్వధనం బూడిద పాలయిందని మండిపడ్డారు. ఈ ఘటనపై అధికారులు స్పందించి విచారణచేపట్టి ఇకముందు ఇలాంటివి జరగకుండా చూడాలన్నారు.

పట్టణాభివృద్ధే లక్ష్యంగా ముందుకు



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ అన్నారు. నాలుగో వార్డ్‌లో పట్టణ ప్రగతి ఫండ్స్ రూ.26 లక్షలతో ఒక సీసీ రోడ్డు మరియు నాలుగు డ్రైనేజీ పనులను వార్డు కౌన్సిలర్ నసీర్ నస్రిన్ బేగం ఆధ్వర్యంలో కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, కమిషనర్ కృష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. మంత్రి హరీశ్‌రావు, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ సహాయ సహకారాలతో పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. కార్యక్రమంలో రియాజ్, షబ్బీర్, బషీర్, ఖయ్యూం, మహబూబ్, జబ్బర్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి



కంది



సదాశివపేట



నారాయణఖేడ్

> తమ నాలుగేండ్ల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించడంతోపాటు.. వెంటనే తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేపట్టారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు వెంటనే జీ.ఓను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పలు మండలాల్లో వారి సమ్మెకు సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలిపి సమ్మెలో పాల్గొన్నారు.



జోగిపేట



గుమ్మడిదల



న్యాల్‌కల్



ఝరాసంగం



పటాన్‌చెరు



కొండాపూర్



కంగ్టి

నవతెలంగాణ-కంది

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 9355 మంది, జిల్లాలో 443 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రిక్రూట్ అయి నాలుగేండ్లు దాటినా.. నేటికీ రెగ్యులరైజ్ చేయలేదన్నారు. మూడేండ్ల తర్వాత రెగ్యు లరైజ్ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికీ చేయలేదన్నారు. అందర్నీ రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ మాట ఏమైందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల భవిష్యత్తులో వీరు తీసుకునే పోరాటానికి సీఐటీయూ మద్దతుంటుందన్నారు.కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : గుమ్మడిదల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జేపీఎస్‌లు శాంతియుతంగా నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలుగేండ్ల తమ ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని, ఓపీఎస్‌లను జేపీఎస్‌గా రెగ్యులర్ చేయాలన్నారు. జీవో నెంబర్ 317 వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు బదిలీలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ జూనియర్ కార్యదర్శులు వినోద్, జహంగీర్, పద్మ ప్రత్యూష, సురేష్ తదితరులు పాల్గొన్నారు

జోగిపేట : స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్టంట్ నిర్ధారించి ప్రకటించాలన్నారు. విధి నిర్వహణలో మరణిస్తే.. ఆర్థిక సాయం అందజేసి, ఆ కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అవలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినీత్, కృష్ణ, సాయి, నరసింహగౌడ్, మనోజ్, మీన, శ్రీ హర్ష, భాగ్యలక్ష్మి, పుష్పలత, పవన్, అశోక్, రాము, నాగరాజు, నర్సింలు,ప్రదీప్,లింగాగౌడ్ పాల్గొన్నారు.

కొండాపూర్ : మండలంలోని ఎంపీడీవో కార్యాలయం శుక్రవారం నిర్వహించిన సమ్మెలో పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు కిషోర్ పవర్ మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలన్నారు. జేపీఎస్‌లకు సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం జీవో విడుదల చేయాలన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మెలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వనజ, కోశాధికారి లోకేష్, జనరల్ సెక్రెటరీ రజిని, ఉమెన్ కన్వీనర్ లావణ్య, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమ్మెకు సీఐటీయూ మండల కమిటీ మద్దతు..

కొండాపూర్ మండలంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిర్వహిస్తున్న సమ్మెకు సీఐటీయూ మండల కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ ఎస్ బాబురావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలన్నారు. వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయడంతోపాటు.. జేపీఎస్‌లకు సీనియర్ అసిస్టెంట్ పేస్కేల్ ఇవ్వాలన్నారు. వారికి మద్దతగా తమ యూనియన్ ద్వారా కూడా పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు ప్రవీణ్, సంజీవులు, మధుకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శులు నిర్వహించిన సమ్మెకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్‌కుమార్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారితో కలిసి ఆయన మాట్లాడారు. కార్యదర్శులను పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించి, పీఆర్సీ ప్రకటించాలన్నారు. అనేక గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శుల సేవలకు కేంద్ర ప్రభుత్వం నుంచి అవార్డులు కూడా వచ్చాయన్నారు. అలాంటి వారిని పట్టించుకోకపోవడం సరికాదని.. వారితో వెంటనే చర్చలు జరిపి న్యాయమైన కోరికలు పరిష్కరించాలన్నారు.

కంగ్టి : మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారి సంఘం మండలాధ్యక్షులు ప్రదీప్ మాట్లాడుతూ.. కొన్నేండ్లుగా వెట్టి చాకిరి చేస్తున్నా.. తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యదర్శులు సంతోష్, నాందేవ్, అజీజ్, రవి, శిరీష, సంతోషి, నీరజ పాల్గొన్నారు.

నారాయణఖేడ్ : నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో, ఖేడ్ మండలం కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత నిరాహార దీక్షకు పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సురేష్ సెట్కార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2018లో ప్రభుత్వం మూడేండ్ల రిక్రూట్మెంట్ అని జీఓ విడుదల చేసిందని.. అయితే కార్యదర్శులు ఉద్యోగాలు చేపట్టి నాలుగేండ్లు గడిచినా ఇప్పటికీ రెగ్యులరైజ్ చేయలేదన్నారు. ఇప్పటికైనా రెగ్యులరైజ్ చేయాలని.. లేని ఎడల పెద్ద ఎత్తున ధర్నా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, దేవదాస్ సాయిలు చాంద్లు తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం : సమస్యల పరిష్కారానికి ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శులు నిరసన తెలిపి మండల పంచాయతీ అధికారి కార్యాలయంలో సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ కాలం పూర్తయి నాలుగు సంవత్సరాలు అవుతున్నా.. ఉద్యోగాల క్రమబద్దీకరణకు ప్రభుత్వం జీవో జారీ చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. జీవో26 ప్రకారమే తమను రెగ్యూలరైజ్ చేయకుండా తాత్సారం చేయడం తగదన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తమ ఉద్యోగాలను క్రమబద్దీకరణ చేస్తూ జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పటాన్‌చెరు : నాలుగేండ్ల ప్రొబేషనరి కాలాన్ని సర్వీస్‌గా పరిగణించాలని కోరుతూ తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల (టిపిఎస్ఎఫ్) నిర్ణయం మేరకు కార్యదర్శులు శుక్రవారం నుంచి శాంతియుత నిరవధిక సమ్మెలోకి వెళ్లారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మం డల అధ్యక్షురాలు లక్ష్మీ నీలిమ మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరి కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించి రెగ్యులరైస్‌తో పాటు సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నోవోద్ రెడ్డి, భవాని, మౌనిక, రామకృష్ణ, సిద్దమ్మ, అంబిక తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండల ఎంపీడీ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండలాధ్యక్షుడు సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. తమను వెంటనే రెగ్యులరైజ్ చేయాలన్నారు. విధి నిర్వహణలో మరణించిన కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగ మివ్వాలన్నారు. జేపీఎస్ మండల ఉపాధ్యక్షులు అరుణ జ్యోతి, జేపీఎస్‌లు మల్లేష్, ఈశ్వర్, జ్యోతిర్మయి, లక్ష్మి తదితరులు ఉన్నారు.

మేడే వేడుకలను విజయవంతం చేయాలి

- పోస్టర్ ఆవిష్కరణలోఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని మే 1న రామచంద్రపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్‌లో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్‌టియు) ఆధ్వర్యంలో చేపట్టనున్న నియోజకవర్గస్థాయి మేడే వేడుకలను విజయవంతం చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో మేడే వేడుకల పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్‌చెరు నియోజకవర్గంలోని కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామన్నారు. కార్మికులకు ప్రభుత్వం తరపున అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తును అందించిన మూలంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు కార్మికులు ఓటీలు చేసుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. నూతన పారిశ్రామిక విధానం మూలంగా ప్రపంచ స్థాయి పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమలలో కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలను చేసిన ఘనత బీఆర్‌టియుకే దక్కిందన్నారు. కార్మిక దినోత్సవం రోజున నిర్వహించనున్న బహిరంగ సభకు ప్రతి పరిశ్రమ నుండి కార్మికులు భారీ సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర నాయకులు వరప్రసాద్‌రెడ్డి, వివిధ పరిశ్రమల ప్రతినిధులు వెంకట్రావు, మాధవరావు, భాస్కర్ రెడ్డి, అర్జున్, సతీష్, శివ, బాల్‌రెడ్డి, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

జోగిపేట పోలీసుల తీరు సరికాదు



17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు

నవతెలంగాణ-జోగిపేట

ఇటీవల జరిగిన తోపులాటలో పోలీసుల తీరు సరికాదని జోగిపేట 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. శుక్రవారం జోగిపేట పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలర్లు సురేంద్రగౌడ్, శంకర్, సురేష్, హరికృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎస్సై సామ్య నాయక్‌ను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసులు విచారణ చేసి న్యాయం చేయాలని ఆయన కోరారు. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజ నర్సింహ కు సంబంధించిన పోస్టర్లు తాను చౌరస్తాలో ఏర్పా టు చేశానని, తనకు సమాచారం ఇవ్వకుండానే బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీధర్ స్థానిక ఎమ్మెల్యే కు సంబ ంధించిన పోస్టర్ వేశారన్నారు. ఈ విషయంలో ఇరువురి మధ్యన తోపులాట జరిగింది తప్పా.. మరి ఎలాంటి గొడ వలు జరగలేదన్నారు. ఈ విషయంలో ఇరువర్గాల వారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే.. పోలీసులు మాత్రం కక్షపూ రితంగా తనపై మాత్రమే కేసు నమోదు చేశారని, అధికార పార్టీ నాయకుడు పై చేయలేదని ఎస్ఐని ప్రశ్నించారు. ఈ విషయంలో పూర్తిగా విచారణ చేస్తున్నామని ఆయన సమాధానం ఇచ్చారు. పోలీసులు రెండు వైపులా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి తప్ప ఒకవైపు ఉండకూ డదన్నారు. పోలీసులంటే తమకు ఎంతో గౌరవం అని, ఈ విషయంలో తాము పెట్టిన ఫిర్యాదుపై కూడా కేసు నమోదు చేయాలన్నారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శివ శంకర్ గౌడ్, యాదయ్య, నాగరాజు, వీరేశం, జగ్గు పాల్గొన్నారు.

తమలపాకు రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ-కొండాపూర్

అకాల వర్షాలతో తమలపాకు రైతులు తీవ్రంగా నష్టపోయారని.. వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజయ్య కోరారు. మండలంలోని అనంతసాగర్ గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించి మాట్లాడారు. గత కొంతకాలంగా దాదాపు 50 మంది రైతులు భూమిని కౌలుకు తీసుకొని తమలపాకు తోటలు వేసుకుని జీవనోపాధి పొందుతున్నారన్నారు. అయితే ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షాలకు తమలపాకు తోటలకు ఆసరాగా పెట్టిన కట్టెలు విరిగిపోయాయన్నారు. దీంతో తమలపాకు తీగలు తెగిపోయి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వెంటనే ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి.. ప్రతీ రైతు కుటుంబానికి రూ.25వేల పంట నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అక్కడ నుండి తమలపాకు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రామచంద్రయ్య, శేఖర్, రాములు, భారతమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం సహకరించకున్నా.. కొనుగోళ్లు షురూ

- రైతు పక్షపాతి సీఎం కేసీఆర్
- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



నవతెలంగాణ-జోగిపేట

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యాసంగి వడ్ల కొనుగోళ్లకు సహకరించకున్నా.. రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడిన కేసీఆర్ వరి కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చారని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. శుక్రవారం జోగిపేట మార్కెట్ యార్డులో ఆందోల్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అకాల వర్షాలతో ఈసారి ముందస్తుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, అన్ని గ్రామాలలో తక్షణమే కొనుగోలు ప్రారంభించాలని సూచించారు. కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావద్దని ఆయన ఆదేశించారు. రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. కేసీఆర్ రైతు పక్షపాతిగా పేరు గడించా రన్నారు. గతంలో అందోల్ నియోజకవర్గం లో యాసంగిలో తక్కువ మొత్తంలో సాగు చేసేవారని, ప్రస్తుతం అన్ని చెరువుల్లో నీళ్లు ఉండడంతో ఖరీఫ్‌కు సమానంగా సాగు చేస్తున్నారన్నారు. సంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నిరంతరం రైతుల శ్రేయస్సు కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తు న్నారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో 1. లక్ష 9 వేల ఎకరాలలో వరి సాగు చేశారని, 2.50 మెట్రిక్ టన్ను ల వరిధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రైతులకు తక్షణమే 209 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశావ ని, 2,3 రోజుల్లో కొనుగోలు ప్రారంభమవుతాయన్నారు. అక్కడక్కడ అకాల వర్షాలతో రైతుల పంటలు తడుస్తు న్నాయని, అవసరమున్న చోట టార్పాలిన్లు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. రైతులు యాసంగి పంట సాగులో మార్పులు చేసుకోవాలని, మార్చి నెల వరకే కోతలు వచ్చేలా ముందస్తు నాట్లు వేసుకోవాలన్నారు. దీంతో నష్టం నుంచి కాపాడుకునే వీసులుబాటు ఉంటుందన్నారు. ఏ గ్రేడ్ కు రూ.2060, సాధారణ రకానికి రూ.2040 ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేశం, బ్యాంకు మేనేజర్ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్, ఏడిఏ అరుణ, ఏవో విజయరత్న సీఈవో నరసిం హులు, మాజీ మార్కెట్ చైర్మన్లు నారాయణ, నాగభూషణం, మల్లికార్జున్, తాలెల్మ సర్పంచ్ లింగాగౌడ్, పుల్కల్ అధ్యక్ష ులు విజయ్, పట్టణ అధ్యక్షులు సార శ్రీధర్, మాజీ అధ్యక్షులు చాపల వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు శంకర్, రాజు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో అతలాకుతలం

- తీవ్రంగా నష్టపోయిన రైతులు
- గుడిగారిపల్లిలో కూలిపోయిన రైతు వేదిక



నవతెలంగాణ-జహీరాబాద్

గురువారం సాయంత్రం జహీరాబాద్‌లో కురిసిన అకాల వర్షానికి రైతులు, ప్రజలు అతలాకుతలం అయ్యారు. పంటలకు విపరీతంగా నష్టం వాటిల్లింది. కోహీర్ మండలంలోని గుడిగారిపల్లి గ్రామానికి చెందిన రైతు వేదిక పైకప్పు పూర్తిగా ఊడి రేకులన్నీ పడిపోవడంతో అందులో ఉన్న సామాగ్రి మొత్తం దెబ్బతిన్నది. అయితే 276 మంది రైతుల పంట నష్టం జరిగినట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. మొగుడంపల్లి మండలంలో వడగండ్లు పెద్ద మొత్తంలో పడడంతో పంటలన్నీ నేలమట్టవ ఎయ్యా యి. ప్రధానంగా మామిడి, బొప్పాయి, టమాట, బెండకా య, మొక్కజొన్న మొక్కజొన్న బొప్పాయి జొన్న పంటలు దెబ్బతిన్నాయి. పలుచోట్ల చెరుకు పంటకు కూడా నష్టం వాటిల్లింది. జహీరాబాద్ మండలంలో మూడు ఇండ్లు పాక్షికంగా ధ్వంసం కాగా డ్రైనేజీ నీళ్లు పట్టణంలో ఇండ్లలోకి వెళ్లడ ంతో ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యారు. మామిడి, బొప్పాయి, చేతికి వచ్చిన పంటలు తీవ్రంగా దెబ్బతినడంతో ఆయా పంటలు సాగుచేసిన రైతులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కంటతడి పెడుతున్నారు.



వడగండ్ల వానకు భారీ నష్టం జరిగింది : ఏడి బిక్షపతి

గురువారం సాయంత్రం కురిసిన వడగండ్ల వానకు మొగుడంపల్లి, జహీరాబాద్, కోహీర్ మండలాల్లో పెద్ద మొత్తంలో నష్టం చేకూరిందని ఏడి బిక్షపతి అన్నారు. ఈ విషయమై తమ సిబ్బంది ఇప్పటికే పంట పొలాలను పరిశీలించి అంచనా వేసే క్రమంలో ఉన్నారన్నారు. కోహీర్ మండలంలో రైతు వేదిక కూలిపోయిన మాట వాస్తవమేనని తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు.

మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా కేశవులు



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండలం సంకాపూర్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ గజగట్ల కేశవులు మెదక్ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియామకమయ్యారు. మెదక్ పట్టణ డీసీసీ క్యాంపు కార్యాలయంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మెదక్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పల్లె రాంచందర్ గౌడ్‌ల చేతులమీదుగా కేశవులు నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కంఠారెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కేశవులు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశాడని, ఉప సర్పంచ్ పదవి కోల్పోవాల్సి వచ్చినా ఆయన పార్టీని వీడలేదన్నారు. కేశవులు నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్త అని పార్టీ ఆయన కృషిని గుర్తించి ఆయనకు బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిందన్నారు. కేశవులులాంటి కార్యకర్తలను తాను ఎల్లప్పుడూ కాపాడుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు ఆవుల రాజి రెడ్డి, మామిళ్ల ఆంజనేయులు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, కౌన్సిలర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన రేషన్ బియ్యాన్ని సరఫరా చేయాలి

నవతెలంగాణ-మెదక్ రూరల్ : మండల స్థాయి స్టాక్ పాయింట్ నుంచి చౌక ధర దుకాణాలకు సరఫరా చేసే బియ్యం నాణ్యమైనవిగా ఉండాలని, అందుకు తగు జాగ్రత్తలు పాటించాలని అదనపు కలెక్టర్ రమేష్ మండల స్థాయి గోదాము ఇంచార్జిలు, అధికారులకు సూచించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో జిల్లా పౌర సరఫరా అధికారి శ్రీనివాస్‌తో కలిసి మండల స్థాయి గోదాము ఇంచార్జిలు, పౌర సరఫరాల సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేశ్ మాట్లాడుతూ ప్రతి నెలా రేషన్ షాపులకు బియ్యం త్వరగా చేరవేసేలా జిల్లాలోని 7 మండల స్థాయి స్టాక్ పాయింట్‌లలో నాణ్యమైన బియ్యాన్ని చక్కగా పేర్చాలన్నారు. ప్రతి రికార్డులు, అకౌంట్‌లను సక్రమంగా నిర్వహించాలన్నారు. నిల్వ ఉన్న స్టాకుకు రిజిస్టర్లకు ఎలాంటి తేడా రాకుండా చూడాలన్నారు. ధాన్యం సేకరణ ముగిసే వరకు కొనుగోలు ఈ కేంద్రాలలో గోనె సంచుల కొరత రాకుండా మానిటరింగ్ చేస్తూ అవసరం మేరకు రవాణా చేయుటకు సిద్ధం ఉండాలన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ ముగిసే వరకు ఎవరికీ సెలవులు మంజూరు చేయబడని రమేష్ స్పష్టం చేశారు. గోదాములలో పనిచేసే సిబ్బందికి, హమాలీలలకు వెంటవెంటనే డబ్బులు చెల్లింపులు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్ధార్ కిషోర్, సాదిక్, స్టాక్ పాయింట్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

- నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉండి పండించిన ప్రతి పంటను కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్య పడవద్దని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్దుర్తి ధర్మారం యశ్వంతరావుపేట్, మండవారి, జలాల్పూర్, దామరంచ, మానేపల్లి తదితర గ్రామల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పీటీసీ రమేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ అనంత రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడారు. రైతులు పండించిన వారి ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దన్నారు. ప్రభుత్వమే కొనుగోలు చేసి నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు ఉన్నారు

తిరుపతి రెడ్డి సహకారంతో ఆర్థిక సాయం



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ పట్టణంలో ఐదో వార్డులో అకాల వర్షం కారణంగా ఇల్లు కూలిపోయిన అశోక్‌కు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి సహకారంతో స్థానిక వార్డు కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా నష్టపోయిన ఇళ్లకు, పొలాలకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రామచంద్ర గౌడ్, పట్టణ అధ్యక్షులు గూడూరు ఆంజనేయులు గౌడ్, రామాయంపేట మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు చింతల యాదగిరి, అనిల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ సింగ్ రాథోడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బైరం కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ రైతు పరామర్శ బృంద సభ్యులుగా పబ్బతి ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-పాపన్నపేట

కాంగ్రెస్ పార్టీ రైతు పరామర్శ కాంగ్రెస్ పార్టీ బృంద సభ్యులుగా మెదక్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్ట పోయిన రైతులను పరామర్శించేందుకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ 12 మందితో నాలుగు బృందాలను ఏర్పాటు చేయగా, అందులో పాపన్నపేట మండలం నుంచి ప్రభాకర్ రెడ్డి నియామక మయ్యారు. వీరికి త్వరలో జిల్లాలు కేటాయిస్తారని ఆయన చెప్పారు

ఎంపీని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ- చేగుంట

చేగుంట మండలం చందాయిపేట ఉపసర్పంచ్ సంతోష్, బీఆర్ఎస్ నాయకులు బుడ్డ భాగ్యరాజులు మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డిని హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కలిశారు. చందాయిపేట గ్రామానికి పీర్ల మసీదు, ఎస్సీ కమ్యూనిటీ హాల్, కబ్రాస్తాన్ ప్రహరీ గోడ, సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, వివిధ కుల సంఘాల కమ్యూనిటీ హాళ్ళకు నిధులు కేటాయించి త్వరలోనే మంజూరు ఇవ్వాలని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని కోరగా, సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని ఉపసర్పంచ్ సంతోష్ కుమార్, నాయకులు భాగ్యరాజులు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ బోయిని నాగులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని శుక్రవారం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మంద రాజు, నాగరాజుగౌడ్, వడ్ల నవీన్, ఆంజనేయులు, కొండి శ్రీనివాస్, మద్దూరి రాజు, స్టాలిన్ నర్సింలు పాల్గొన్నారు.

దేవాలయ భూమిని సర్వే చేసిన రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని, మహ్మదాబాద్ గ్రామంలోని వీరాంజనేయ స్వామి ఆలయ భూమిని శుక్రవారం రెవెన్యూ అధికారులు ఆర్ఐ మమ్మద్ ఫైజల్ సర్వేర్ మొగులయ్య, రెవెన్యూ సిబ్బందితో కలిసి సర్వే నిర్వహించారు. గత 12 సంవత్సరాల క్రితం గ్రామస్తుల నిర్ణయం మేరకు వీరాంజనేయ స్వామి ఆలయం నిర్మించారు. ఇదిలా ఉండగా, ప్రక్కన మిగిలి ఉన్న భూమిని, అదే గ్రామానికి చెందిన కొందరు తమ భూమి అంటూ, గతవారం రోజుల క్రితం హద్దులు ఏర్పాటు చేయగా, ఇంటి విషయంపై తహసీల్దార్ అంజనేయులుకు గ్రామస్తులు పిర్యాదు చేశారు. తహశీల్దార్ ఆదేశాల మేరకు శుక్రవారం రెవెన్యూ అధికారులు సర్వే చేసి, హద్దు రాళ్లను తొలగించారు. ఆలయానికి సంబందించిన భూమిని ఎవరు అక్రమించాలని చూసినా చర్యలు తప్పవని, ఈ భూమి వీరాంజనేయ స్వామి ఆలయ భూమిగా అధికారులు సర్వే చేసి నిర్ధారించారు. ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు నీరుడి శ్రీశైలం , గ్రామస్థులు హన్మంత్ రెడ్డి, నర్సాగౌడ్, హన్మంత్ రెడ్డి,పెంటయ్య, గణేష్ పాండు గౌడ్, హబీబ్ ఖాన్, గణ్య నాయక్, శంకర్ నాయక్, వీఆర్ఏలు విజయ్ కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం పనులు అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-కొండపాక

మండల పరిధిలోని విశ్వనాథ్ పల్లి రవీంద్రనగర్ రాజీవ్ రహదారి నుంచి సీఐటీయూ ప్రజా సంఘాల కార్యాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీడీవో రామిరెడ్డికి పలువురు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ పల్లె రవీంద్ర నగర్ ఉప సర్పంచ్ మంద కొమురయ్య, పరుశరాములు, కనకాచారి, మల్లేశం, నర్సింలు, రంజిత్ ఎల్లయ్య ఇతరులు పాల్గొన్నారు

రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లను అమ్ముకోవాలి

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శుక్రవారం రామయంపేట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ముదిరాజ్ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో నాల్గవ వార్షికోత్సవంలో భాగంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, హాజరై వేర్వేరుగా పెద్దమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని ముదిరాజ్ కులస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని ఆమె అన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర ప్రకటిస్తూ ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. పెద్దమ్మ పెద్దిరాజుల దయవల్ల రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. అనంతరం కంఠ రెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండాలని ముదిరాజ్ కులస్తులను కోరారు. ఈ కార్యక్రమంలోమండల ఎంపీపీ సిద్ధ రాములు, జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ గంగా ప్రసాద్, ఏఓ సతీష్, సొసైటీ చైర్మన్ బాజ చంద్రం, గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, ఎంపీటీసీ బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



భాస్కరరావు, ఆకుల మహేష్, సంపత్, కాంగ్రెస్ నాయకులు లింగం గౌడ్, మధుసూదన్ రెడ్డి, చింతల స్వామి, మోహన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కాకి రాజయ్య, ముదిరాజ్ కులస్తులు నర్సింలు, సురేష్, బొమ్మెన మల్లేశం, కిష్టయ్య, జీవన్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించి, అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి జయరాజ్ అన్నారు. చేగుంట పట్టణ కేంద్రం పీఏసీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం చేగుంట, వడియారం, ఉల్లి తిమ్మాయిపల్లి, మక్క రాజుపేట, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ,వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి రైతు పండించిన వరి ధాన్యం గింజ ప్రభుత్వం ఏర్పాటు



చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకోవాలని, వారికి సరైన గిట్టుబాటు ధర కూడా లభిస్తుందన్నారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్, పట్టా పాస్ బుక్‌లతో కొనుగోలు కేంద్రం వద్ద సంబంధిత అధికారులకు అందజేసి సకాలంలో డబ్బులు పొందాలని వారు తెలిపారు. ఎట్టి పరిస్థితులలో దళారులను నమ్మొద్దు, రైతులు మోసపోవద్దు, కొనుగోలు కేంద్రాల వద్దనే వరి ధాన్యం అమ్ముకోవాలన్నారు. రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. అలాగే తూకంలో ఏమైనా మోసం జరిగినట్లయితే తక్షణమే అధికారులకు తెలియజేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ రాములు, సీఈవో సందీప్, డైరెక్టర్ రఘురాములు, ఉల్లి తిమ్మాయపల్లె సర్పంచ్ నీరుడు సత్తెమ్మ, వడియారం సర్పంచ్ తిరుమల నర్సింలు, ఎంపీటీసీ భక్కి లక్ష్మీ రమేష్, పిఎసిఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి శోభ, డైరెక్టర్లు, పాల్గొన్నారు.

చట్టబద్ధతతో కూడిన రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి

- పేద విద్యార్థులకు విద్యా నిధి ఏర్పాటుకు చర్యలు చేపడుతాం
- రెడ్ల ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు

నవతెలంగాణ-హవేలి ఘనపూర్

చట్టబద్ధతతో కూడిన రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి , మదన్ రెడ్డి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మహిళ కమిషన్ చైర్ పర్సన్ సునీతా రెడ్డిలు తెలిపారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్స్‌లో రెడ్ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా రాజా బహదూర్ వెంకట్రామి రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశీ విద్యా నిధి పథకం పేద రెడ్ల పిల్లలకు అందేలా చర్యలు చేపడుతామన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలయ్యేలా కృషి చేస్తామన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలో పేద విద్యార్థుల కోసం రెడ్డి హాస్టల్ నిర్మాణం కోసం ప్రయత్నిస్తామన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసేలా కృషి చేస్తామన్నారు. పేద రెడ్లకు సబ్సిడీలు, సంక్షేమ పథకాలు చూడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. హైదరాబాద్‌లో రాజా బహదూర్ వెంకట్రామి రెడ్డి భవనం కోసం ప్రభుత్వం అత్యంత ఖరీదైన స్థలం కేటాయించిందని, రూ 10 కోట్ల నిధులు సీఎం కేసీఆర్ కేటాయించారన్నారు. మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, ప్రొఫెసర్ బాణపురం మధుసూదరెడ్డిలు మాట్లాడుతూ పేద రెడ్ల అభ్యున్నతి కోసం తమవంతు కృషి చేస్తామన్నారు. రెడ్లకు రావాల్సిన హక్కులు సాధించుకోవాలంటే ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీ, మహిళ కమిషన్ చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో



డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్దన్ రెడ్డి, నందా రెడ్డి, డీసీసీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, పీసీసీ నాయకులు ఆవుల రాజిరెడ్డి, సోమన్నగారి రవీందర్ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, ఎంపీపీలు యమునా జయరాం రెడ్డి, చందన ప్రశాంత్ రెడ్డి , నారాయణ రెడ్డి, నర్సాపూర్ ఆత్మ చైర్మన్ వెంకట్ రెడ్డి, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి, రెడ్డి సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు సంతోష్ రెడ్డి, సంజీవ రెడ్డి, రమేష్ రెడ్డి, చంద్ర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,వెంకటేశ్వర రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, జిల్లా నేతలు రాజేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భాగారెడ్డి, అంజిరెడ్డి, ప్రభు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సూర్య కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ- చేగుంట

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజల సమస్యలు కచ్చితంగా తీరుస్తామని దుబ్బాక నియోజకవర్గం చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఆత్మగౌరవ యాత్రలో భాగంగా 58వ రోజున ఉమ్మడి చేగుంట మండలం పోతాన్ శెట్టిపల్లి, మంగ్యాతాండ , పోతాన్ శెట్టిపల్లి గ్రామా ల్లో ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ పది సంవత్సరాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదనే విషయాన్ని గ్రామ ప్రజలు తండావాసులు తెలుసుకోవాలన్నారు. దుబ్బాక నియోజకవర్గం ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప ఇప్పటివరకు ఏ అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఎన్నికలు వస్తున్నాయి అందరు నాయకులు వస్తారు.



ప్రజలందరూ ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తమను గెలిపిస్తే ఖచ్చితంగా అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్ల నవీన్, కాశ బోయిన శ్రీనివాస్, స్టాలిన్ నర్సింలు, కొండి శ్రీనివాస్, పెంటా రెడ్డి , ప్రతాప్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, సతీష్ రెడ్డి, రామ్ రెడ్డి, సందీప్ రెడ్డి, ప్రశాంత్, రాందాస్, సంతోష్, నవీన్, మోహన్, రాము, స్వామి, శ్రీకాంత్, నరేందర్, యాదగిరి, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసం షీ టీమ్

- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఆడపిల్లలు, మహిళల భద్రత కోసం షీ టీమ్ భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాల అర్పీలకు మహిళల భద్రత, చట్టాలపై షీటీమ్ ఏఎస్సై మల్లేశం, భరోసా, స్నేహిత సహాయ కేంద్రాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఏదైనా ఇబ్బందులు, సమస్యలు ఎదురైనప్పుడు మహిళలు నిర్భయంగా 100 కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. అనంతరం షీ టీమ్ ఏఎస్సై మల్లేశం మాట్లాడుతూ ఐదుగురు సిబ్బంది కలిసి ఒక టీమ్‌గా పాఠశాలలు, కళాశాలలు, నిత్యం రద్దీగా ఉండే ప్రదేశాల లో మఫ్టీలో తిరుగుతూ ఉంటామన్నారు. ఆడపిల్లలకు, మహిళలకు ఏవైనా ఇబ్బందులు, అపాయాలు తలెత్తినప్పుడు నిర్భయంగా షీ టీమ్ టోల్ ఫ్రీ నెంబర్‌కు కానీ 100కు ఫోన్ చేయాలన్నారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి తగిన భద్రతా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య , మహిళ సంఘాల సిఆర్పీలు మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

12వ రోజుకు చేరుకున్న వీఓఏల సమ్మె

- కలెక్టర్ కార్యాలయం ముందు సమ్మె
- మద్దతుగా మురళి యాదవ్

నవతెలంగాణ-మెదక్ రూరల్

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ఎదుట వీఓఏలు గత 12 రోజులుగా సమ్మె చేస్తున్నారు. సమ్మెకు మద్దతుగా బీజేపీ రాష్ట్ర నాయకులు మురళి యాదవ్ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఓఏలుగా పనిచేస్తున్న మహిళ సంఘాలు గ్రామాలలో మహిళలు బలోపేతం చేయడం ఆర్థికంగా ఎదుగుదలకు కృషి చేయడం జరుగుతుందన్నారు. వారికి బ్యాంకుల ద్వారా, స్త్రీనిధి ద్వారా అప్పులు ఇప్పిస్తు ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన అన్ని పథకాలను వీరి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో మహిళా సంఘాలను ఉపయోగిస్తారని గ్రామాలలో మహిళా సంఘాల ద్వారా అన్ని విధాలుగా వెట్టి చాకిరి చేస్తుంటారన్నారు వారికి ప్రస్తుతం రూ.3900 జీతం ఇస్తున్నారని కానీ వారికి పనికి తగ్గట్టు ఫలితం లేకపోవడం బాధాకరమన్నారు. కనీసం రూ.18 వేల రూపాయలు అందించాలని అలాగే ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా కనీస వేతనం గుర్తింపు కార్డు అందించాలని కోరారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఈ రాష్ట్రంలో చేయలేని పనులు పక్క రాష్ట్రాలలో ఏం చేస్తారన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి టిఆర్ఎస్ పార్టీది రియల్ ఎస్టేట్ మాఫియా, ఇసుక దందా జోరుగా సాగుతుందన్నారు కుటుంబ పాలనే తప్ప పరిపాలన అతనికి పట్టదని



విమర్శించారు మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని దేశ రాష్ట్ర భవిష్యత్ మహిళలపై ఆధారపడి ఉందన్నారు. వీఓఏ మహిళా సంఘాలు 12 రోజుల నుంచి జిల్లా కలెక్టరేట్ ముందు టెంట్ వేసుకొని సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పొల్. సాయగౌడ్, జిల్లా కమిటీ బాధ్యులు వెంకట్, స్వరూప, కవిత, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలలుగా ఉపాధి హామీ పనులు బంద్ చేసిన అధికారులు

- అధికారులతో వాగ్వాదానికి దిగిన సర్పంచ్ రమేష్ నాయక్


నవతెలంగాణ-కౌడిపల్లి

మూడు నెలలుగా ఉపాధి హామీ పనులు బంద్ చేశారని కౌడిపల్లి మండలం జాజితాండ సర్పంచ్ రమేష్ నాయక్ సర్వసభ్య సమావేశంలో ఏపీవో పుణ్యాదాస్, ఎంపీడీవో శ్రీనివాసులు నిలదీశారు. తెలంగాణలో ఉపాధి పనులు జరుగుతుంటే కేవలం జాజితాండాలో మాత్రమే ఉపాధి పనులు జరగడం లేదని సర్పంచ్ అధికారులను నిలదీశారు. ఈజీఎస్ ఏపీవో పుణ్యాదాస్ ఇష్టారీతిగా మాట్లాడుతూ నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని, పనులు జరగడం లేదని ఎందుకు ఉపాధి పనులు నిర్మించాలని అడగ్గా సమాధానం దాట వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశంలో స్టేజ్ పైనే అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఫీల్డ్ అసిస్టెంట్, టీఏల నిర్లక్ష్యానికి తోడు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని సర్పంచ్ వాగ్వాదానికి దిగారు. ఎంపీడీవో మాట్లాడుతూ మూడు రోజుల పాటే పనులు జరగలేదని సమాధానం ఇచ్చారు. ఉపాధి పనులు కల్పించకపోతే తండా వాసులతో ఎంపీడీవో కార్యాలయాన్ని



ముట్టడిస్తామని సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు నిలిపివేయడంతో సర్పంచ్ రమేష్ నాయక్ అధికారులకు పలుమార్లు విన్నవించినా ఎలాంటి సమాధానం ఇవ్వలేదని అధికారులపై ఫైర్ అయ్యారు. మూడుసార్లు తండావాసులతో తీర్మానం ఇచ్చినప్పటికీ అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశాడు. సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ గ్రామాలలో మచుకూరీలు అందుబాటులో లేక చేయాల్సిన పని సర్పంచ్‌లే చేస్తున్నారని, మచ్‌కురులను అడిగితే కౌడిపల్లి మండల కార్యాలయంలో పని ఉందని అక్కడికి రమ్మన్నారని సమాధానం చెబుతున్నారని సర్పంచ్లు ఆవేదన చెందారు. జెడ్పీటీసీ కవిత మాట్లాడుతూ సమావేశానికి అన్ని శాఖల అధికారులు కచ్చితంగా రావాలని, అప్పుడే సమస్యలు పరిష్కారం జరుగుతాయన్నారు. లేదంటే వారిపై చర్యలు తీసుకొని నోటీసులు అందజేస్తామన్నారు. అధికారులు సమావేశానికి రాకుండా నిర్లక్ష్యం వహించవద్దన్నారు. అధికారులే రాకుంటే సమస్యలు పరిష్కారం కావని జెడ్పీటీసీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకం ప్రభుత్వం నుంచి పెన్షన్, ఉద్యోగం ఉన్నవారి పిల్లలకు ఇచ్చే రూ.4 వేలు వర్తించవని అధికారులు చెప్పడంతో ఒక్కసా రిగా సర్పంచులు ఆగ్రహానికి గురయ్యారు. ఇలాంటి సమస్య ఉంటే ముందుగానే గ్రామాల్లో సమాచారం ఇవ్వాలని ఎంతోమంది అనాధ పిల్లలు, తల్లిదండ్రులు లేని పిల్లలు ఇప్పటికే నానా తంటాలు పడి మీ సేవలు వెంట పడిగాపులు ఉండి డబ్బులు ఖర్చు చేసి ఆన్లైన్‌లో అప్లై చేసుకున్న వారి పరిస్థితి ఎలా అని అధికారులను నిలదీశారు. అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రజలకు అవగాహన కరువైందని పేద ప్రజలు కూలినాలి చేసుకొని ఆశతో ఆఫీసుల వెంట తిరిగి అప్లై చేసుకుంటే చివరకు కండిషన్లు పెట్టి నిలిపివేయడం సమంజసం కాదని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్, జెడ్పీటీసీ కవిత, ఎంపీడీవో శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

ఖతార్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-బెజ్జంకి

ఖతార్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేస్తూ ఘనంగా నిర్వహించినట్టు బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షుడు అబ్బగోని శ్రీధర్ శుక్రవారం తెలిపారు. ఒక ఉద్యమ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం రాజకీయ పార్టీగా అవతరించి ప్రజలకు అమోదయోగ్యమైన పరిపాలన సాగించడం భారత దేశానికి ఆదర్శమని శ్రీధర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షుడు హాఫీజ్ మహమ్మద్, నాయకులు అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
సిద్దిపేట
శనివారం 29 ఏప్రిల్ 2023



నేడు అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దాచారం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంబేడ్కర్ సామూహిక భవన ప్రారంభంతో పాటు భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ భీంరావ్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని శనివారం నిర్వహించనున్నామని జెడ్పీటీసీ కనగండ్ల కవిత తెలిపారు. ఈ మహోత్సవానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల,ప్రజా సంఘాల నాయకులు, అంబేడ్కర్ వాదులు, మేధావులు, యువత పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని జెడ్పీటీసీ కనగండ్ల కవిత కోరారు. జెడ్పీ చైర్ పర్సన్ వేలేటీ రోజాశర్మ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ముఖ్య అతిథులుగా హజరై అంబేడ్కర్ విగ్రహాన్ని అవిష్కరించనున్నారని కుల, మత,వర్గ భేదం లేకుండా అందరూ హజరై విజయవంతం చేయాలని జెడ్పీటీసీ కవిత దంపతులు కోరారు.

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది



నవతెలంగాణ-తొగుట

చేతికందిన పంట వడగండ్ల వానతో నేల పాలవ డం బాధాకరమని రైతు బంధు మండల అధ్యక్షు డు బోధనం కనకయ్య టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రెండు రోజుల క్రితం గాలి, వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను ఏఈఓ దేవేందర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి వరి పంట సాగు చేస్తే వడగండ్ల వానతో నేల పాలవడం బాధాకరమన్నారు. రైతులు ఎవ్వరు ఆదర్య పడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని హితవు పలికారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పంట నష్టపోయిన రైతులందరు వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి కొమ్ము రాజశేఖర్, శివంది కాశయ్య, స్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ బద్దిపడ గలలిత కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఆమె కోరారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు . బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు పంట నష్టపోయిన రైతుల పట్ల ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను తీసుకురావాలని ఆమె కోరారు. పంట నష్టపోయిన ప్రతి ఎకరాకు కేంద్ర ప్రభుత్వం రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం బిక్షపతి సీసీలు సిద్ది మల్లయ్య మహేందర్, ఉప సర్పంచ్ ఎల్లయ్య, మహిళసంఘాలు పాల్గొన్నారు.

భార్యల స్థానంలో భర్తల పెత్తనం

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

నవతెలంగాణ-సిద్దిపేట

మహిళలు పదవిలో ఉంటే వారికి బదులు వారి భర్తలు పెత్తనం చెలాయిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆరోపించారు. సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత రెడ్డికి బదులు ఆమె భర్త రైతు బజార్‌ను సందర్శించి, రిజిస్టర్ తనిఖీలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారం ఉందనే అహంకారంతో ఇలా దుర్వినియోగానికి పాల్పడడం మంచిదా అని ప్రశ్నించారు. సిద్దిపేటలో అడిగే వారు లేరని భావనతో ఇష్టానురీతిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వీరి చేష్టలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, గతంలో కూడా ఇలాంటివి చోటు చేసుకున్న అధికారులు కూడా ఇంతవరకు స్పందించకపోవడం దారుణమన్నారు. అధికారులు కూడా ఆ పార్టీ కార్యకర్తలలాగా వ్యవహరిస్తున్నారని, ఇకనైనా అధికారులు తమ విధానాలు మార్చుకోవాలని కోరారు.

పాములపర్తి పాఠశాలకు సీసీ కెమెరాల వితరణ



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాల కోసం దాత పాములపర్తి సర్పంచ్ తిర్మల్ రెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు నుగుణాకర్‌కు రూ. 15 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ ముదిరాజ్.ఉప్పసర్పంచ్ పద్మ నర్సింలు, వార్డు సభ్యులు క్రాంతి కుమార్, నాగరాజు, లక్ష్మణ్, బాలకృష్ణ, తదితరులున్నారు.

కంటి వెలుగుకు ఆదరణ

- అవకాశాన్నిసద్వినియోగపరచుకోవాలి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని ఎంపీపీ సవితా ప్రవీణ్ రెడ్డి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్పల్లిలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే డాక్టర్లను తీసుకువచ్చి పరీక్షలు నిర్వహిస్తున్నారని ఇది గొప్ప విషయమన్నారు. ఏ గ్రామానికి సంబంధించి ఆ గ్రామంలో ఏర్పాటు చేసే కంటి వెలుగు కార్యక్రమాన్ని సంబంధిత గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం సర్పంచ్ రవీందర్ గౌడ్ తో కలిసి స్టీల్ బ్యాంకును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఎంపీఓ శ్రీనివాసరావు, సర్పంచు రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ ఎల్లం, ఎంపీటీసీ స్రవంతి ప్రశాంత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుపాకుల బాల్ రంగం, పంచాయతీ కార్యదర్శి బాబు, కంటి వెలుగు వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ హెల్పర్ మహేందర్‌కు నివాళులర్పించిన పాలక వర్గం



నవతెలంగాణ-తొగుట

గ్రామానికి విద్యుత్ సేవలు అందించిన మహేందర్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై చికిత్స పొందు తూ మృతి చెందడం బాధాకరమని సర్పంచ్ కుంభం శారదా రగోత్తం రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలో పాలక వర్గంతో కలిసి మృతుని బుచ్చక్క మహేందర్ చిత్ర పటానికి పూలమాల వేసి, మౌనం పాటించి, నివా ళు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సమస్య ఉంటే వెంటనే స్పందించి పనులు పూర్తి చేసే మంచి గ్రామ పంచాయతీ కార్మికుడని కొనియాడారు. మహేందర్ పంచాయతీ కార్మికులలో మంచి వ్యక్తిగా, గ్రామ ప్రజలందరు ఆపద్బాంధవుడిల తమలో ఒకరైన గొప్పవాడు కనుమరుగై, అమరుడై మమ్ములను శోక సము ద్రంలో ముంచి మా నుంచి వెళ్లి పోవడం బాధాకరమన్నారు. జయహో మహేంద్ర అంటూ గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, తోటి గ్రామ పంచాయతీ కార్మికులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దు

- సిద్ధిపేట జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ ధర్మేంద్ర



నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రజల ఆరోగ్యం పట్ల వ్యాపారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని సిద్దిపేట జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ ధర్మేంద్ర హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తే చర్యలు తప్పన్నారు. మండల కేంద్రంలో లక్ష్మీనరసింహ జూస్ స్టాల్‌లో ఫుడ్ పాయిజన్ జరిగినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన లక్ష్మీనరసింహ జ్యూస్ స్టాల్ ను తనిఖీ చేసి ఆహార పదార్థాలను సీజ్ చేశారు. జ్యూస్ తాగిన సుమారు 40 మంది అస్వస్థకు గురై ఆస్పత్రిలో చికిత్స తీసుకోవడం జరిగిందని బాధితులు వాపోయారు. ఎలాంటి లైసెన్సు లేకుండానే జూస్ స్టాల్‌ను నడుపుతూ ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతుందని అధికారులకు బాధితులు తెలిపారు. అనుమతులు లేకుండా దుకాణాలను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. జూస్ స్టాల్లో సేకరించిన ఆహార పదార్థాలను ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందని, అనంతరం రిపోర్టుల ఆధారంగా నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.

నిరుపేద కుటుంబానికి అండగా ఉంటాం

- కేవీపీఎస్ నాయకులు



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని మునిగడప గ్రామంలో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన తుప్ప ఇస్తారీ కుటుంబాన్నీ కేవీపీఎస్ అధ్యక్షులు కురాడపు సతీష్, ప్రధాన కార్యదర్శి మన్నే సత్యం ఆధ్వర్యంలో శుక్రవారం నాయకులు పరామర్శించారు. మృతుని కుటుంబానికి ఒక క్వింటాల్ సన్న బియ్యం అందించారు. ఈ సంధర్భంగా అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం తరుపున సహాయం చేయాలన్నారు. ఎవరైనా దాతలు స్పందించి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కురాడపు బాబు, ఉపాధ్యక్షులు యాదగిరి, తుప్ప నాగరాజు, మరాఠీ బాలస్వామి, శిలసాగరం ఏల్లేష్,తలారి రాజు,ప్రచార కార్యదర్శి బొమ్మల బాలకిషన్,నాయకులు కిరణ్,శ్రీధర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

- సమ్మెలో పంచాయతీ కార్యదర్శుల డిమాండ్
- విధుల్లో ప్రాణాలు కోల్పోయిన
- కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి














నవతెలంగాణ-బెజ్జంకి

మూడేండ్ల ప్రొబిషన్ కాలంతో పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం ప్రారంభించామని ప్రభుత్వం మరొక యేడాది ప్రొబిషన్ కాలం పోడిగించి విధులు నిర్వర్తించుకుందని వెంటనే పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలను ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని కార్యదర్శులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సమ్మె శిబిరం ఏర్పాటు చేసి మండలంలోని 21 మంది పంచాయతీ కార్యదర్శులు సమ్మె బాట పట్టారు. తమ ఉద్యోగాలను ప్రభుత్వం క్రమబద్ధీకరించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తులు చేసినా పట్టించుకోకపోవడంతోనే సమ్మె బాట పట్టామని పంచాయతీ కార్యదర్శులు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్ని అంక్షలు విధించినా అధిగమించి విధులు నిర్వర్తించామన్నారు. రాష్ట్రంలో కొందరు పంచాయతీ కార్యదర్శులు విధుల్లో ప్రాణాలు కోల్పోయారని వారి కుటుంబ సభ్యుల్లో ఒక్కరికి ప్రభుత్వోద్యోగం కల్పించాలని పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలను ప్రభుత్వం క్రమబద్ధీకరించే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. మండలంలోని అయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

పని చేయించుకున్నట్లుగానే..రెగ్యులర్ చేయాలి

ప్రొబిషన్ కాలంతో ఉద్యోగ విధుల్లో చేరిన పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం అంక్షలతో పని చేయించుకున్నట్టు..హామీ మేరకు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేశ్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ అవరణలో తలపెట్టిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మండల సీపీఐ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం బేషరతుగా క్రమబద్ధీకరిస్తూ, విధుల్లో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వోద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని రూపేశ్ డిమాండ్ చేశారు. నాయకులు ధర్మారెడ్డి, బోనగిరి శ్రావణ్, మహేశ్, క్రిష్ణ పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఔట్ సోర్సింగ్ కార్యదర్శుల ప్రొబిషన్ పీరియడ్ నాలుగు సంవత్సరాల కాలం పూర్తయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రెగ్యులర్ చేయడం లేదని శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు సమ్మె బాట పట్టారు. హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట టెంటు వేసి నిరాహార దీక్షకు దిగారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని 15 రోజుల క్రితం సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్, శ్రీనివాస్, పృథ్వీరాజ్ , శ్రీనివాస్ రెడ్డి, కల్పన, శారద , రాజమ్మ జ్యోతి, రాజమ్మ వనిత, మండల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

తమ ఉద్యోగాన్ని రెగ్యులర్ చేసి తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మర్కుక్ పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన మర్కుక్ లో సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ డిపార్టుమెంటులో లేని విధంగా 4 సంవత్సరాల ప్రొబిషన్ పీరియడ్‌ను పంచాయతీ కార్యదర్శులు పూర్తి చేసుకున్నామన్నారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం పిలుపు మేరకు గత 15 రోజుల క్రితం సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మె బాట పట్టామన్నారు.ఇప్పటికైనా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు శైలేష్, కార్యదర్శి సిద్దేశ్వర్, మహిళ అధ్యక్షులు రేఖ, రాజశేఖర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, మహేందర్, నీలిమ, సంగీత, రోజా, వాణి, శ్వేత, తదితరులున్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్

జూనియర్ కార్యదర్శులు, ఔట్‌సోర్సింగ్ కార్యదర్శుల రెగ్యులర్ విషయమై ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రొబిషన్ పీరియడ్ పూర్తయినందున, గత 15 రోజు ల క్రితం సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మె బాట పట్టారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో సమ్మె నిర్వహించారు. ఇప్పటికైనా కార్యదర్శుల నాలుగు సంవత్సరాల కష్టం గుర్తించి ఎగ్జామ్ నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొన్న విధంగా అందరినీ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆజారుద్దీన్, మండల జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్, మహిళ కార్యదర్శుల అధ్యక్షులు సంధ్య ఇతర పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజ్‌కు సహకరించాలని శుక్రవారం మండల సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు తిప్పని రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జేపీఎస్‌లు ఎదుర్కొంటున్న రెగ్యులరైజేషన్ సమస్యపై మంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఎన్. సురేష్ రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్, సుద్దాల శ్రీకాంత్, మహిళ అధ్యక్షులు పద్మ, మండల పంచాయతీ కార్యదర్శులు మహేష్, కుమార స్వామి, అమరేందర్, మల్లిఖార్జున్, సాయితేజ్వసిని తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని శుక్రవారం నంగునూరు ఎంపీడీఓ కార్యాలయం ముందు శుక్రవారం సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా జేపీఎస్ మండల అధ్యక్షుడు సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ కార్యదర్శుల రెగ్యులరైజ్ విషయంపై ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరామన్నారు. నాలుగు సంవత్సరాల కాలం పూర్తయినందున గత 15 రోజుల క్రితమే సమ్మె నోటీసు ఇచ్చామని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మె బాట పట్టామన్నారు. ఇప్పటికైనా కార్యదర్శుల నాలుగు సంవత్సరాల పనితనం గుర్తించి పరీక్ష నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొన్న విధంగా అందరినీ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రెగ్యూలర్ చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి శ్రీకాంత్, సుద్దాల శ్రీకాంత్, మహిళ అధ్యక్షులు పద్మ, మండల పంచాయతీ కార్యదర్శులు మహేష్, కుమార స్వామి, అమరేందర్, మల్లిఖార్జున్, సాయి తేజ్వసిని తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించాలని కోరుతూ దుబ్బాక మండలానికి చెందిన జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 9355 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని కోరుతూ తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ (రాష్ట్ర కమిటీ) ఇచ్చిన పిలుపుమేరకు ఈ సమ్మెను చేపడుతున్నట్లు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల దుబ్బాక మండల అధ్యక్షుడు ఎం.పూర్ణచందర్ తెలిపారు.ఈ ఏడాది ఏప్రిల్ 4 తో తమ ప్రొబిషనరీ కాలం నాలుగేళ్లపూర్తయిందన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం తమను రెగ్యులర్ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన కార్యదర్శి ఎం.మల్లేశం, మహిళా అధ్యక్షురాలు ఆర్ రేఖ, పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

రెగ్యులర్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు సమ్మె బాట పట్టారు. సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్ మండల జూనియర్ కార్యదర్శులు తమ రెగ్యులర్ విషయమై ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రొబిషన్ పీరియడ్ పూర్తయినందున, గత 15 రోజుల క్రితం సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మె బాట పట్టారు. ఇప్పటికైనా కార్యదర్శుల నాలుగు సంవత్సరాల కష్టాన్ని గుర్తించి నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొన్న విధంగా అందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, యాదగిరి, విద్యాసాగర్, సతీష్, చంద్రలేఖ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు వెంకటస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో సమ్మె నిర్వహించారు. నాలుగు సంవత్సరాలుగా తమ సేవలు వినియోగించుకున్న ప్రభుత్వం తమను రెగ్యులర్ చేయాలని కోరారు. లేనిపక్షంలో సమ్మె ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబిషన్ పీరియడ్ పూర్తి అయినందున తమను రెగ్యులర్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు కోరారు. శుక్రవారం ఎంపీపీ కార్యాలయ ఆవరణలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేపట్టారు.

నవతెలంగాణ-తొగుట

మూడు సంవత్సరాల ఒప్పందం ప్రకారం తమకు ఉద్యోగాలు కల్పించారని, పని విధానాన్ని బట్టి రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ మరో సంవత్సరం పొడగించి మోసం చేశారన్నారని పంచాయతీ కార్యదర్శులు ఆరోపించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆవరణలో శాంతియుతంగా సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి గ్రామీణ ప్రజల జీవన విధానం మెరుగు పడే విధంగా ఎంతో కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు స్వామి, వేలాద్రి, శ్రీనివాస్, స్నేహప్రియ, అశ్విని, మహేశ్వరి, బాలమని తదితరులు ఉన్నారు.

మన ఊరు మనబడి పనులు వేసవి సెలవుల్లో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్

నవతెలంగాణ-కొండపాక

మన ఊరు మనబడి పనులు వేసవి సెలవులు ముగిసే లోపల పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని జనగాం నియోజకవర్గ చేర్యాల, దుళ్మిట్ట, మద్దూరు, కొమురవెల్లి మండలాల్లో పాఠశాలల వారిగా ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్, ఎంఈవో, ఎంపిఓ, ఎంపిడిఒ, ఎపిఓ, ఇంజినీరింగ్ విభాగం ఏఈ, డిఈ లు సర్పంచ్, నిర్మాణ ఏజెన్సీలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలకు సెలవులు ఉన్నందున ఈ 30-40 రోజుల్లో మంచి వర్కింగ్ సీజన్ కావున వేగంగా పనులను పూర్తి చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పథకం లో ఎలక్ట్రిసిటీ, తాగునీటి వసతి, మేజర్ మైనర్ (కిటికీలు, డోర్లు, స్లాప్, ఫ్లోర్) రిపేర్లు తప్పని సరిగా వేగంగా పూర్తి చేసి కలరింగ్‌కు నమోదు చేసుకోవాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్, ఈజీఎస్ కింద చేసే పనుల్లో మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ పూర్తి చేశాకే మిగతా ప్రహరీ గోడ, అదనపు తరగతి గదులు పూర్తి చేయాలని సూచించారు. నియోజకవర్గ మండలాల్లో పనులు నత్తనడకన సాగుతున్నందున అసహనం వ్యక్తం చేశారు. ఈజీఎస్ పనుల్లో చాలా వెనకబడి ఉన్నందున ఈ మండలాల్లో పాఠశాలల పనులను పర్యవేక్షణ చెయ్యాలని డిఈ, ఎంపిడిఒ, ఎంపిఓలను ఆదేశించారు. పాఠశాలల్లో సేవింగ్స్ ఉంటే సుందరీకరణ చేయాలన్నారు. స్టీల్ అక్షరాలతో పాఠశాల బోర్డు తప్పనిసరన్నారు. పెద్ద గేట్ పైన ఆర్చ్, మెట్లకు గ్రానైట్, స్టేజ్ పక్కన గ్రానైట్, గడ్డి కార్పెట్, ఇతర పనులను చేయాలన్నారు. కొన్ని పాఠశాలల్లో కిటికి గ్రిల్స్ పెద్దగా ఉన్నందున కోతులు లోపలికి వచ్చి వైరింగ్, చార్ట్ లు పాడుచేస్తున్నాయని హెచ్ఎంలు తెలుపగా కిటికీలకు ఇనుప జాలి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, డీఆర్డీఏ పిడి చంద్రమోహన్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వానికి రైతులకు పంట నష్టం చెల్లించే దమ్ముందా

- మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్రంలో కురిసిన అకాల వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల రూపాయలు చెల్లించే దమ్ము కేంద్రానికి ఉందా అని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మద్దూరు మండలాల్లోని తోర్నాల, బెక్కల్, కొండాపూర్, కూటిగల్, వల్లంపట్ల, బైరాన్ పల్లి రేబర్తి గాగిల్లాపూర్ గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతులపై కేంద్ర ప్రభుత్వానికి ప్రేమ ఉంటే పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.30 వేలు చెల్లించే దమ్ము ఉందా అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంపాదన కేంద్ర ప్రభుత్వం దోచుకుంటుందని తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నిధులు ఇవ్వకుండా రాష్ట్రాన్ని ఇబ్బందుల పాలు చేస్తుందని ఆయన అన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.10 వేలు సీఎం కేసీఆర్ అందిస్తున్నారని పెట్టుబడి సహాయంగా రైతుబంధు అందిస్తున్నారన్నారు. రైతు సంక్షేమమే బి ఆర్ ఎస్ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు భారతదేశ వ్యాప్తంగా రైతులకు పేద ప్రజలకు అందించేందుకు సీఎం కేసీఆర్ కేంద్రానికి వెళ్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు



నారోజు శ్రీనివాస్ సర్పంచులు దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి తాళ్లపల్లి రాజమ్మ ఆలేటి రజిత బొల్లు కృష్ణవేణి, చంద్రమౌళి ఎంపీటీసీ నందనబోయిన నర్సింహులు, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ చెట్కూరి తిరుపతి, ఉప సర్పంచ్ మేక మాధవి గోపాల్ చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ భావండ్లపల్లి కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే బీఅర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజారెడ్డి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రైతు సంక్షేమం లక్ష్యంగా బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని జిల్లాల గడ్డ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజారెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా రైతుల పక్షాన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం నిలిచిందన్నారు. వరి ధాన్యం రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యం తడిచిందని దళారులను ఆశ్రయించొద్దని, కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావడ్యా స్వరూప లింగయ్య,



ఎంపీపీ లకావత్ మానస సుభాష్, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, అక్కన్నపేట జెడ్పిటిసి భూక్య మంగా, వీరన్న నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ స్థావరంపై పోలీసుల దాడి

టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ నరేష్

నవతెలంగాణ -సిద్దిపేట రూరల్



ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ స్థావరంపై దాడి చేసి 6 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.4,50,000 లతో పాటు, 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ సీఐ నరేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట రూరల్ మండలం పరిధిలోని ఇర్కోడ్ గ్రామంలో కొంతమంది వ్యక్తులు కలసి ఐపీఎల్ బెట్టింగ్ ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం రాగా ఆయన తన సిబ్బందితో కలిసి వెళ్లి దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని, మరో ఇద్దరు వ్యక్తులు పారిపోయారని, వారి వద్ద నుంచి రూ. 4, 50,000 లక్షలను, 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డబ్బులను, నిందితులను రూరల్ పోలీసులకు అప్పగించగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని సీఐ తెలిపారు. గ్రామాలలో, ఫామ్ హౌస్ లలో, ఇళ్లల్లో ఐపీఎల్ బెట్టింగ్, పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే డయల్ 100కు గాని, కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 లకు గాని సమాచారం అందించాలని కోరారు. పట్టబడిన వారిలో తూప్రాన్‌కు చెందిన దేవాత సాయి తేజ, ఇర్కోడ్‌కు చెందిన గౌరీశెట్టి వెంకటేష్, చిట్యాల అజయ్ కుమార్, సిద్దిపేట కు చెందిన మహ్మద్ అజాస్, మహమ్మద్ ఇమ్రాన్, చిలువేరి వెంకటేష్‌లు ఉన్నారని, ఇర్కోడ్‌కు చెందిన గుర్రజకోట పరుశరా గౌడ్, మారెడ్డి సాయి చందర్‌లు పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.

రేగులపల్లిలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని రేగులపల్లి గ్రామంతో 2వ విడత కంటి వెలుగు శిభిరాన్ని జెడ్పీటీసీ కనగండ్ల కవిత, సర్పంచ్ జెల్లా ఐలయ్య, ఎంపీటీసీ మహేందర్ రెడ్డి కలిసి శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిభిరాన్ని గ్రామంలోని ప్రజలందరూ కంటి పరీక్షలు నిర్వహించుకుని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జెల్లా ఐలయ్య సూచించారు. ఎంపీఓ విష్ణు వర్ధన్,ఉప సర్పంచ్ కొట్టే సంతోశ్ రెడ్డి,వార్డ్ సభ్యులు,వైద్య బృందం,గ్రామస్తులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని వైద్య బృందం

మండలంలోని అయా గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిభిరాల్లో వైద్య బృందం సభ్యులు సమయపాలన పాటించడం లేదని గ్రామాల్లో ప్రజలు శిభిరాల వద్ద గంటలతరబడి వేచిచూసే పరిస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు. సంబధిత అధికారులు వైద్య బృందం సమయపాలన పాటించేల చర్యలు తీసుకోవాలని అయా గ్రామస్తులు కోరుతున్నారు.

మహేందర్ కుటుంబానికి అండగా ఉంటాం

మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

నవతెలంగాణ-తొగుట



విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించిన విద్యుత్ హెల్పర్ బుచక్క మహేందర్ కుటుంబానికి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో అండగా ఉంటామని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి హామీ ఇచ్చారు.శుక్రవారం బండారు పల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది విలేజ్ హెల్పర్ మహేందర్ పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మహేందర్ ఆరోగ్యంతో తిరిగి వొస్తాడని అనుకున్నామని కాని ఆయన అకాల మరణం చెందడం ఎంతో బాధా కరమన్నారు.మహేందర్ చేసిన సేవలకు,ఆయన మంచితనానికి నిదర్శనంగా గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వొచ్చి కన్నీరు మున్నీరుగా విలపిస్తూ నివాళి అర్పించడం నిదర్శనం అన్నారు.ఎంపీ కొత్త ప్రభా కర్ రెడ్డి ఆదేశాల మేరకు తక్షణ సహాయంగా రూ.5000 ఆర్థిక సహాయం అందించా మన్నారు. కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు.విద్యుత్ శాఖ ద్వారా రూ.5లక్షలు, రైతు బీమా ద్వారా రూ.5 లక్షలు మృతుని కుటుంబానికి సహాయం అందుతుందని తెలిపారు. మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల సహకారంతో మహేందర్ సతీమణి భాగ్యలక్ష్మి,చిన్నారులకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.పరామర్శించిన వారిలో వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ లు కుంభం శారదా రఘోత్తమ్ రెడ్డి,సిరినేని గోవర్ధన్ రెడ్డి, ఎంపీ టీసీ మాష్టి సుమలత కనకయ్య,ఉప సర్పంచ్లు రమేష్,రాజిరెడ్డి, నాయకులు మంగ నర్సింలు, మెట్టు స్వామీ, కిరణ్ కుమార్ రెడ్డి, దాసరి పర్శరా ములు, నారాయణ రెడ్డి,సతీష్,రాజయ్య,ధనుంజ య, పరమేష్, శ్రీకాంత్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, గుంటి పర్శరాములు తదితరులు ఉన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణ-పర్యావరణ పరిరక్షణ

నవతెలంగాణ-ములుగు

ప్లాస్టిక్‌ను ఇచ్చి వెండి నాణాన్ని తీసుకెళ్లండనే నినాదంతో ఏర్పాటు చేసిన ఒక ఉద్యమాన్ని కేబీఆర్ ఫౌండేషన్ అధినేత క్షీరసాగర్ ఎంపీటీసీ మమతా బాల్రెడ్డి ఏర్పాటు చేశారు. గ్రామంలో చెత్త పేరుకుపోవడంతో పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఎవరో ఒకరు తీసుకోకపోతే ఉద్యమం ముందుకు సాగదని, తానే ఒక ఉద్యమకర్తగా గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఇచ్చి వెండి నాణేం తీసుకెళ్లండని గ్రామంలో అవగాహన కల్పించారు. దానికి ప్రజలు ఆకర్షితులై ప్లాస్టిక్ వ్యర్థాలు ఇచ్చి వెండి నాణాలు తీసుకెళ్తున్నారు. ఇప్పటివరకు బాల్‌రెడ్డి 500 కిలోలకు పైగా ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించి 50 గ్రాములకు పైగా వెండి నాణాలు గ్రామస్తులకు ఇచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని క్షీరసాగర్ గ్రామంలో ఎఫ్ డి సి చైర్మన్ వంటి రూపా రెడ్డి ప్లాస్టిక్ వ్యర్థాలను తీసుకుని వెండి నాణాలను పంపిణీ చేశారు. గ్రామాలలో ప్లాస్టిక్ వస్తువులను గుర్తించి సేకరించడం అనేది చాలా తక్కువ. రోజు వారి వినియోగంలో ఉండే ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్, లేదా కాలం చెల్లిన ప్లాస్టిక్ పైపులు ఎక్కడ పడితే అక్కడ పారేస్తూ ఉంటాం. ఇది తాత్కాలికంగా అనగా ఒక 4-5 సంవత్సరాల వరకు బాగానే ఉండవచ్చు కాని, ఆ తరువాత ఆ ప్లాస్టిక్‌ని మనం అక్కడే వదిలి పెట్టడం వలన ఆ ప్రాంతం పూర్తిగా బీడుపోయి, ఆ పంటభూమికి జరిగే నష్టాన్ని రైతు గుర్తించేలోపే జరిగిన నష్టాన్ని అనుభవించాల్సి రావచ్చు. దానికి కారణం గ్రామ పంచాయితీ స్థాయిలో రీసైక్లింగ్‌పై చాలా తక్కువ అవగాహన ఉండడం. ప్రభుత్వం కూడా దీనిపై తగిన స్థాయిలో దృష్టి పెట్టకపోవడం. కాబట్టి ఈ విషయాన్ని ఎవరికి వారు గుర్తించి ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించే దిశగా ఆలోచిస్తే రీసైక్లింగ్ చేసే అవకాశం చాలా వరకు సులభం అవుతుంది. దానితో పాటు ప్రజలలో అవగాహన స్థాయి పెరిగి ప్లాస్టిక్ విని యోగాన్ని ఒక మండల స్థాయిలో లెక్కించే అవకాశం ఉంటుంది. దాంతో అవసరాలకు అనుగుణంగా పర్యావరణ సమతుల్యతను కాపాడుకుంటూ ప్రతి చిన్న, పెద్ద గ్రామ, మండల స్థాయిలో ప్లాసిక్‌ను నియంత్రించే అవకాశం ఉంటుంది.



అవగాహన కల్పించాలి

ఇటీవల పట్టణాలలో చెత్త కుండీలను తీసేసి ఇంటింటికి తడి పొడి చెత్తను సేకరించే విధానాన్ని ప్రవేశ పెట్టారు. కాని అందులో ముఖ్యమైన ప్లాస్టిక్ చెత్తను కూడా ఇంటిలోనే విభజిస్తే, ప్లాస్టిక్ రీసైక్లింగ్‌కు ఎక్కువ అవకాశం ఉంటుంది. ఒక ప్రణాళిక బద్ధంగా ప్లాస్టిక్‌ను సేకరించే అవకాశం ఏర్పడుతుంది. పట్టణాలలో ఒక ప్రాంతాన్ని ఒక డంపింగ్ యార్డ్ (చెత్త ప్రదేశం)గా గుర్తించి అక్కడ గృహవ్యర్థాలను పడవేస్తున్నారు. అది ఎక్కువగా పేరుకుపోయిన తర్వాత కాల్చేస్తున్నారు. అవకాశం ఉన్న చోట్ల మాత్రం రీసైక్లింగ్ యూనిట్‌కి పంపి తిరిగి కొన్ని పదార్థాల రూపంలో వినియోగిస్తున్నారు. ఈ పద్ధతి వలన పర్యావరణానికి దీర్ఘకాలికంగా ఏమైనా హాని ఉంటుందా అనే విషయంపై ప్రజలలో అవగాహన కల్పించాలి.

హుస్నాబాద్ పెద్ద బడి తెలంగాణకే ఆదర్శం

- **జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రోజా శర్మ**

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్





తెలంగాణలో ఒక పాఠశాల 70 వసంతాలు పూర్తిచేసుకుని వజ్రోత్సవాలు సప్తాహం పేరుతో వారం రోజులుగా నిర్వహించడం తెలంగాణలో మొదటిసారని, ఎంతో ఆదర్శనీయమని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రోజా శర్మ కొనియాడారు. శుక్రవారం హుస్నాబాద్‌లో మనబడి వజ్రోత్సవాలలో భాగంగా 5వ రోజు మహిళా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి 1985-86 పూర్వ విద్యార్థులచే పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే విగ్రహన్ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రోజా శర్మ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సప్తాహం కార్యక్రమాల్లో మహిళలకు ఒక రోజు కేటాయించడం హర్షణీయన్నారు. మహిళలు ఇంటి పనులతో పాటు సమాజ కార్యక్రమాలను నిర్వహించుకోవాలని, ఇది చాలా కష్టతరమైనదని పురుషులు సహకరించాలని కోరారు. ఈ పాఠశాల ఎంతో చక్కటి విద్యా బుద్ధులు నేర్పినదనడానికి పాఠశాల నుంచి అనేక రంగాలలో ప్రముఖులు ఉన్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తుందన్నారు. అనంతరం ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ఎమ్మెల్యే సతీష్ కుమార్ సతీమణి సమీహ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు. వజ్రోత్సవాలలో మహిళల్లో భారీ చైతన్యాన్ని తీసుకు వచ్చిందని, ఇలాంటి ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం అతిధులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. పూర్వ విద్యార్థి మహిళలందరూ కలిసి ఆటపాటలతో సందడి చేశారు. పాటలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వజ్రోత్సవాల కన్వీనర్ కొండా లక్ష్మణ్, హుస్నాబాద్ ఎంపీపీ మానస, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారి మనీలా, అక్కన్నపేట జెడ్పిటిసి భూక్యా మంగ, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిని, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, మహిళా కౌన్సిలర్లు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

- **సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి కైలాసం**

నవతెలంగాణ-సిద్దిపేట



మే 1 నుండి గోవా రాష్ట్రంలో జరిగే 13వ ఫెడరేషన్ జాతీయ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని క్రీడాకారులు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి కైలాసం అన్నారు. 13వ ఫెడరేషన్ జాతీయ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో జిల్లా నుంచి టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ములుగు నుండి పూజ, కీర్తి, పూజ, లావణ్య క్రీడాకారులు వెళ్లారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం, నేతి కైలాసం మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా క్రీడారంగంలో విశేష ప్రగతిని మంత్రి హరీశ్ రావు సహాయ సహకారంతో సాధించిందని అన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర , జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లా క్రీడాకారులు రాణిస్తున్నారని, జాతీయ స్థాయిలో కూడా పథకాన్ని సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్రీడాకారులకు అత్యుత్తమైన కోచింగ్ ఇచ్చి, జాతీయస్థాయిలో ఎంపికకు కృషిచేసిన ప్రధాన కార్యదర్శి రేణుకను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యోగ జిల్లా అధ్యక్షులు తోట సతీష్ , ప్రధాన కార్యదర్శి కదుర్ల హరికిషన్, కోశాధికారి రాము, స్కేటింగ్ కోచ్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధర కోసమే కొనుగోలు కేంద్రాలు

నవతెలంగాణ-నంగునూరు



రైతులకు మద్దతు ధర కల్పించడం కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య లు అన్నారు. శుక్రవారం నంగునూరు మండలం అప్పలాయ చెరువు, నర్మెట, మైసంపల్లి, ఖానాపూర్, నాగరాజ్ పల్లి, మగ్దుంపూర్ గ్రామాల్లో ఆయా సర్పంచ్ ల అధ్యక్షతన సోసైటి ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, సోసైటి చైర్మెన్లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డిలతో కలిసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, సర్పంచులు అజీజ్ పాషా, పాకాల కల్పన బాబు, ఎంపీటీసీలు శనిగరం బాబు, బీఆర్ఎస్వీ మండల పార్టీ అధ్యక్షుడు గోవిందారం రవి, ఉపసర్పంచులు, మార్కెట్, సోసైటి డైరెక్టర్లు, రైతు బంధు సమితి నాయకులు, మండల వ్యవసాయ అధికారి గీత గౌడ్, ఏఈఓలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహమ్మద్ నగర్ సొసైటీ రైస్ మిల్లర్ల కుమ్మక్కు

- **క్వింటాల్‌కు 8 కిలోలు అదనంగా**



నవతెలంగాణ-కౌడిపల్లి

మహ్మద్ నగర్ సొసైటీ రైస్ మిల్లర్ల కుమ్మక్కుతో రైతులు సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డిని నిలదీశారు శుక్రవారం మండల పరిధిలోని మహమ్మద్ నగర్ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి వెళ్ళగానే రైతులు సొసైటీ చైర్మన్‌ను గత సంవత్సరం జరిగినట్లు ఈ సంవత్సరము రైతులను మోసం చేయవద్దని వాగ్వాదానికి దిగారు. గత సంవత్సరం 40 కిలోల బ్యాగులో తరుగు పేరుతో అదనంగా నాలుగు కిలోలు ఎక్కువగా తీసుకున్నారు. అది కాస్త క్వింటాల్ 8 కిలోల వరకు నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ యాసంగిలోనైనా రైతులు 40 కిలోలే ఇస్తామని స్పష్టం చేశారు. ఆరుగాలం పండించిన పంట రైతులు ఇప్పటికే అప్పుల పాలై గిట్టుబాటు లేక వడ్డీలు తెచ్చి వ్యవసాయం చేస్తున్నా సొసైటీ మిల్లర్లతో కోట్లు కాజేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరారు.

నవతెలంగాణ

పంట నష్టాలను రైతులు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

వడగళ్ల వానకు జరిగిన పంట నష్టం వివరాలను వ్యవసాయ శాఖ అధికారుల వద్ద రైతులు నమోదు చేయించుకోవాలని రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం రంగాధాంపల్లిలో పంట పొలాలను పరిశీలించారు. సిద్దిపేట అర్బన్ మండలం ఇర్కోడ్ నర్సాపూర్‌లో వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన పంట నమోదు వివరాలను సేకరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగుల ప్రశాంత్, ముత్యాల కనకయ్య పాల్గొన్నారు.

మంత్రి ప్రత్యేక కృషితో సీసీ రోడ్డు ప్రారంభం



నవతెలంగాణ-నంగునూరు

రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు సొంత ఖర్చులతో నంగునూరు మండలం నర్మెట గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ సంఘం సభ్యుల విజ్ఞప్తి మేరకు మంత్రి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేశారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు. గ్రామంలో ఎరుకల గల్లి నుంచి రెడ్డి కమ్యూనిటీ హాల్ మీదుగా గౌడ కమ్యూనిటీ హాల్ వరకు సీసీ రోడ్డు పోయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్దుల్ అజీజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, నాయకులు సోమిరెడ్డి, కోల రమేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కిష్టారెడ్డి, ఎంపీటీసీ బాబు , మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, నాయకులు పుప్పాల నారాయణ ఉపసర్పంచ్ కుమార్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



నవ తెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ గ్రామానికి చెందిన మాజీ కోఆప్షన్ సభ్యులు జిల్లా మైనార్టీ నాయకులు, ఎన్ని సలీం మాత్యుమూర్తి, హసన్ మామ పల్లి గ్రామానికి చెందిన నీలగిరి దుర్గయ్య తల్లి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ టిఆర్ఎస్ నాయకులు భాస్కర్, ముక్తార్, అచ్చంపల్లి రాజయ్య, ఎంపీపీ చింత స్వప్న రవిలు ఉన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ



నవతెలంగాణ - సిద్దిపేట

మురికి సులోచన- అంజయ్య వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి సహకారంతో అన్నపూర్ణ పథకం కింద పదిమంది పేదవారికి 10కిలోల చొప్పున బియ్యం అందజేసినట్లు వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అరవపల్లి విజయ-గౌరిశంకర్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా మున్సిపల్ గోశాలలో గో సేవ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొడుపునూరి కృష్ణవేణి, ఆరవపల్లి హరి కిరణ్, కార్యదర్శి చకిలం రవి, కోశాధికారి తిమిశెట్టి విజయలక్ష్మి, పిఆర్ఓ అయిత శంకర్, గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం, బుక్క శివకుమార్ పాల్గొన్నారు.

మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్



నవతెలంగాణ-మద్దూరు

ప్రపంచవ్యాప్తంగా జరుపుతున్న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 137వ మేడే సందర్భంగా మేడే కార్యక్రమాన్ని గ్రామ, గ్రామాన జరపాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ కార్మిక వర్గాన్ని కోరారు. దూల్మిట్ట మండల కేంద్రంలో శుక్రవారం సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరం హై - మార్కెట్లో 8 గంటల పని విధానం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసి లక్షలాది మందితో నిరసన వ్యక్తం చేసినప్పుడు అక్కడి ప్రభుత్వం ఏలాంటి హెచ్చరికలు చేయకుండా కార్మికులపై కాల్పులు జరపగా కార్మికులు అక్కడనే మరణించారని వారు రక్తం మడుగులో నిండి ఉన్న ఎర్ర చొక్కాలు తీసి వారి పోరాట స్ఫూర్తికి నిదర్శనం అని ఆయన తెలిపారు అందుకే ఎర్రజెండా ప్రపంచవ్యాప్తంగా మే డే రోజున ఎగరవేస్తున్నారని ఆయన అన్నారు. ఆ మహత్తరమైన పోరాటం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని దినం అమల్లోకి వచ్చిందని ఆయన అన్నారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల చట్టాన్ని తన అధికార మంద బలంతో నేడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దుచేసి ఎనిమిది గంటల పని విధానాన్ని తొలగించిందని, ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో 10, 12,16 గంటల వరకు కార్మికులతో నిరంతరాయంగా పనిచేయించుకుంటూ వారితో వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. శ్రమకు తగిన ఫలితం ఇవ్వకుండా కార్మిక వర్గాన్ని దోపిడికి గురి చేస్తున్నారని అని తెలిపారు. బీజేపీ పాలిత ప్రాంతాలలో ఇప్పటికే కనీస వేతనాన్నిసవరించి రోజుకు176 రూపాయల కనీస వేతనం ఉండాలని నిర్ణయించిందని నెలకు రూ.5000లతో జీవనం సాగించాలని ప్రభుత్వాలే బాహటంగా నిర్ణయించి అమలు చేయడం సిగ్గుమాలిన చర్య అని ఆయన అన్నారు. నేడు పెరిగిన ధరలతో పోల్చి చూస్తే ఒక కార్మికుడు కుటుంబం బ్రతకాలంటే రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాల్సిన అవసరం ఉందని అందుకు ప్రభుత్వం వేతనాన్ని పెంచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మే డే స్ఫూర్తితోకేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.అందుకు కార్మిక వర్గం మేడేస్ఫూర్తితో వారోత్సవాలని జరుపుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలని ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సత్యనారాయణ, బాలయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బగలాముఖీ అమ్మవారి జయంతిమహోత్సవాలు

- మూల విగ్రహానికి శ్రీబగలాసహస్రనామార్చన
- అమ్మవారికి 108 కలశాలతో హరిద్రాభిషేకం
- అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో కొనసాగిన జయంతి మహోత్సవాలు
- జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త సహకారంతో భక్తులకు సౌకర్యాలు







నవ తెలంగాణ-నర్సాపూర్

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో దాతల సహకారంతో నూతనంగా బగలాముఖీ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ సంకల్ప బలంతో నిర్మించిన బగలాముఖీ శక్తిపీఠంలో గురువారం నిర్వహించిన బగలాముఖీ అమ్మవారి జయంతి మహోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు, హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, శాస్త్రుల పురుషోత్తం శర్మ, సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షణలో వేదపండితుల మంత్రోచ్చరణలు వేలాది మంది అమ్మవారి భక్తుల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారి జయంతి మహోత్సవం సందర్భంగా 108 కలశాలతో హరిద్రాభిషేకం, అమ్మవారికి హరిద్రార్చన,మూల విగ్రహనికి బగలాసహస్రనామార్చన, మహ హారతి, మంత్ర పుష్పం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వేలాది మంది భక్తుల జయజయ ధ్వానాల మధ్య బగలాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. అమ్మవారికి పూజ కార్యక్రమాలను, భక్తులకు అన్నదానం ప్రసాద వితరణ కార్యక్రమాలను హైదరాబాద్ కొంపల్లికి చెందిన సత్తినేటి పద్మజ-రామకృష్ణ రాజు నిర్వహించినట్లు అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ అన్నారు. బగలాముఖీ అమ్మవారిని దేశంలోని నలుమూలల నుండి భక్తులు దర్శించుకుని సంతోష, సౌభాగ్యలను పొందాలని ఆయన అన్నారు.

మహోత్సవాలలో పాల్గొన్న ప్రముఖులు

అమ్మవారి జయంతిమహోత్సవాలకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి ,ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ దేవసేన, నర్సాపూర్ మున్సిఫ్ కోర్టు జడ్జి అనిత, స్థల దాతలు పబ్బ రమేష్ గుప్త - రమాదేవి దంప తులు, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త - స్వాతి దంపతులు, మైనంపల్లి ట్రస్ట్ చైర్మన్ మైనంపల్లి రోహిత్, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ పైడి శ్రీధర్ గుప్త పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగినది.

జయప్రదం చేసిన వారందరికీ కృతజ్ఞతలు

కోరిన కోరికలను తీర్చే బగలాముఖీ అమ్మవారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు లభించి అనుకున్న కార్యాలను సాధిస్తూ ఇక్కడికి వచ్చే భక్తులు సంతోషంగా ఉండడం ఆనందంగా ఉందని జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అన్నారు.శివ్వంపేటలో జరిగిన అమ్మవారి జయంతిమహోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు, పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం



నవతెలంగాణ-తొగుట

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం అని సర్పంచ్ బిక్కనూరి రజిత శ్రీశైలం అన్నారు. మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన అబ్బణమైన సంధ్య కు రూ.18 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు, మెదక్ ఎంపీ, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశామన్నారు. ప్రమాదవశాత్తు గాయలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ తో ఆర్థిక సహకారం అందుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంతోష్,బూత్ అధ్యక్షులు కిషన్,నాయకులు రవీందర్, మహేష్, కనకయ్య, కొమురయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి

నవ తెలంగాణ -గజ్వేల్

సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి అధికారులకు సిపిఆర్‌పై జిల్లా వైద్య శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ వయసుతో నిమిత్తం లేకుండా వివిధ వ్యాధుల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అనుకోకుండా వ్యక్తి స్పృహ కోల్పోయి పడిపోవడంతో ఆ వ్యక్తి పరిస్థితిని ప్రాథమికంగా అంచనా వేసి వైద్యులు సూచించిన విధంగా గుండెకు సంబంధించిన కొన్ని నియమాలను పాటిస్తే ఆ వ్యక్తి ప్రాణాలను మనం కాపాడిన వారం అవుతామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బందికి ఆటో డ్రైవర్ల వైద్య సిబ్బంది ఆశా వర్కర్లకు అంగన్వాడి సిబ్బందికి మున్సిపల్ శాఖ సిబ్బందికి వివిధ శాఖలకు చెందిన సిబ్బందికి సిపిఆర్ పై అవగాహన కల్పించడం జరుగుతుందని, సిపిఆర్ పై అవగాహన పెంచుకొని మన కళ్ళ ఎదుట ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటే వారి ప్రాణాలు కాపాడిన వారం అవుతామని మున్సిపల్ రాజమౌళి గుప్తా పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్,స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైద్య శాఖ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



నేడు మండలంలో మంత్రి హరీశ్‌రావు పర్యటన

నవతెలంగాణ-న్యాల్‌కల్

రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి నేడు(శనివారం) న్యాల్కల్ మండలంలో పర్యటించనున్నట్టు తహసిల్దార్ ఆంటోనీ, ఎంపిడిఓ వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాకి జన్వాడలో 5.30 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేస్తారన్నారు. అనంతరం 6 గంట లకు రాఘవపూర్ ఉస్నాపూర్ శివారులో ఉత్తర పుణ్యక్షేత్రం గరుడ గంగా కుంభమేళా పంచవటికి ఉత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో బందోబస్తును శుక్రవారం వారు పరిశీలించారు. మంత్రి పర్యటనకు ఇబ్బందులు లేకుండా రెవెన్యూ, పంచాయితీరాజ్, పోలీస్ అన్ని శాఖలతో పటిష్టం ఏర్పాటు చేశామన్నారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో జహీరాబాద్ డీఎస్పీ రఘు, రూరల్ సీఐ నోముల వెంకటేష్, ఎస్సై వినయ్‌కుమార్, డీపీఓ సురేష్, అన్ని శాఖల అధికారులు ఉన్నారు.

అందోల్ బీఎస్పీ ఇన్చార్జిగా ముప్పారం ప్రకాష్

నవతెలంగాణ-జోగిపేట

బహుజన సమాజ్ పార్టీ అందోల్ నియోజకవర్గ ఇన్చార్జిగా మండల పరిధిలోని డాకూర్ గ్రామానికి చెందిన ముప్పారం ప్రకాష్‌ను బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నియమించారు. ఈ సందర్భంగా ముప్పారం ప్రకాష్ మాట్లాడుతూ.. అందోల్ నియోజకవర్గంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, ప్రజల ప్రతినిధిగా ఉంటూ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుని, సేవ చేసే అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

గీతం బీ-స్కూల్లో డేటా అనలిటిక్స్‌పై ఎఫ్‌డీపీ

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్‌లో మే 1 నుంచి 10 వరకు 'ఆర్ పట్టికని ఉపయోగించి అధునాతన పరిశోధన కోసం సమాచార విశ్లేషణ' అనే అంశంపై పది రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎన్ఐటీ వరంగల్లోని ఎలక్ట్రానిక్స్ అండ్ ఐసీటీ అకాడమీ, మేనేజ్మెంట్ స్కూల్ సంయుక్త సౌజన్యంతో దీనిని నిర్వహిస్తున్నట్టు సమన్వయకర్త డాక్టర్ మెరుగు వేణుగోపాల్ శుక్రవా రం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.డేటా ప్రాముఖ్యత, సమాచార విశ్లేషణ పరిచయం, గణాంక పద్ధతులు అవలోకనం, జన్యు అల్గారిథమ్ లు, వ్యాపార పరిశోధనలో మల్టీవియారిట్ టెక్నిక్ ల పరిచయం మొదలైనవి ఉంటా యన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా ఎన్ఐటీ వరంగల్ మేనేజిమెంట్ స్కూల్ కు చెందిన ప్రొఫెసర్ ఎం.రవీందర్ రెడ్డి, డాక్టర్ పీఆర్పీ గోపాల్‌బీ ఎన్ఐటీ సూరత్ కు చెందిన డాక్ట ర్ రితాంజలి మారీ, ఎన్ఐటీ కాలికట్‌కు చెందిన డాక్టర్ నిత్య జర్మనీలోని పోస్ట్ డాక్టర్ ఫెలో డాక్టర్ సమీరన్ దాస్ల తో పాటు ముగ్గురు గీతం బీ-స్కూల్ అధ్యాపకులు పాల్గొ ంటారన్నారు.ఎంబీఏ, ఇంజనీరింగ్, ఎంసీఏ, ఇతరఅను బంధ విభాగాల అధ్యాపకులు పాల్గొనవచ్చని, అలాగే అనుబంధ రంగాల పరిశ్రమలో పనిచేస్తున్న సిబ్బంది కూడా హాజరు కావచ్చని డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. ముందు గా వచ్చిన వారికి, ఇందులో పాల్గొనడానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని, గరిష్టంగా వంద మంది వరకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన వారి జాబితా ఈ-మెయిల్ ద్వారా తెలియజేస్తామన్నారు.పేర్ల నమోదు, ఇతర వివరాల కోసం 9959 260 114 లేదా %జఎవతీబస్త్రబఎస్త్రఖఎ.వంబ% కు ఈ-మెయిల్ చేయాలని సమన్వయకర్త సూచించారు.

ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి

నవతెలంగాణ-మద్దూరు

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి చెందగా.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని లద్నూరు గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. లద్నూరు గ్రామానికి చెందిన నందా ఎల్లయ్య(45) అనే రైతు తన వ్యవసాయ బావి వద్ద వరికోత మిషన్‌తో కోయించిన వడ్లను కల్లంలో పోసేందుకు ట్రాక్టర్లో తీసుకు వెళు తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడడంతో రైతు అక్కడికక్కడే మృతిచెందగా.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో అతన్ని హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని మద్దూరు ఎస్సై నారాయణ పరిశీలించారు. మృతునికి భార్య, ఒక కూతురు ఉన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

నవతెలంగాణ-కోహిర్

గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారి నవీన్‌కుమార్, ఉద్యాన శాఖ అధికారి హెచ్ఓ శుక్రవారం పరిశీలించారు. 33 శాతం కంటే అధికంగా నష్టం ఉన్నట్లయితే వాటి వివరాలు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని వారు తెలిపారు. మామిడి, అరటి, ఉల్లి, పుచ్చకాయ, మొక్కజొన్న, కూరగాయల పంటల్లో నష్టం అంచనా వేస్తున్నామన్నారు

వైఎస్సార్ తెలంగాణ పార్టీ బలోపేతానికి కృషి

నవతెలంగాణ-నారాయణఖేడ్

వైఎస్సార్ తెలంగాణ పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బాపు మల్‌శెట్టి అన్నారు. ఖేడ్ మండలంలోని సత్యగామ్మ గ్రామానికి చెందిన 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు శుక్రవారం వైఎస్సార్ తెలంగాణ పార్టీలో చేరారు. వారికి బాపుమల్‌శెట్టి కండువా గప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మల్లేష్ ముదిరాజ్, అంజయ్య, యాదుల్, శ్రీను, రాజు, మహేష్, ఏసు, సురేష్, శంకర్, మైపాల్, అరవింద్, శ్రీను, యాదయ్య, గౌని రాజు, ఫయాజ్, మహేష్ తదితరులు ఉన్నారు.

బిక్షాటన చేస్తూ వీవోఏల నిరసన






నవతెలంగాణ- కొండాపూర్

ఐకెపి వీవోఏలు నిరవధిక సమ్మెలో భాగంగా తాసిల్దార్ కార్యాలయం వద్ద 12వ బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు కొండాపూర్ మండల కన్వీనర్ బాబురావు మాట్లా డుతూ.. ఐకెపి వీవోఏలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 రోజులుగా తమ సమస్యలు పరిష్కరము చేయా లంటూ సమ్మె చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదన్నారు.వారికి రెండు నెలల ుగా పెండింగ్ వేతనాలు చెల్లించకపో వడంతో బిక్షం ఎత్తుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వివోఏల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కనీస వేతనాన్ని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళ నలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏలు మండల అధ్యక్షులు కార్యదర్శి, సంజీవులు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, మధుకర్, లక్ష్మి, సంగీత, అశ్విని, లక్ష్మి, అన్నపూర్ణ తదితరులున్నారు.

జోగిపేట : ఐకెపి వీఓఏల నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం 12వ రోజు భిక్షాటనతో చేస్తూ నిరసన సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమానికి జోగిపేట కాంగ్రెస్ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, సురేష్, అందోలు మండల సమాఖ్య కార్యదర్శి మమత, చింతకుంట గ్రామ సంఘం కార్యదర్శి సరిత,కోశాధికారి సువర్ణ సంపూర్ణ మద్దతు తెలిపారు. రాష్ట్ర నాయకులు మల్లన్న, వీఓఏలు ఆంజనేయులు, విజయ, స్వప్న, సునీత, సువర్ణ, లక్ష్మీ, కవిత, అనిత, రేణుక, మానస గోపాల్ అశోక్ లాయక్, పోచయ్య, సుప్రియ, చంద్రిక, వీరమని, హర్ష, సంజీవ్, వాసవి, బాలయ్య, పహీం, భాగయ్య పాల్గొన్నారు.

ఝరాసంగం : మండలంలోని తాసిల్దార్ కార్యాల యం, కెనరా బ్యాంకు, డిసిసిబి బ్యాంకు ముందు వీవోఏ లు బిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని,కనీస వేతన ం రూ.26వేలు ఇవ్వాలన్నారు. మండల అధ్యక్షురాలు పద్మారాణి, వి ఓఏలు గొల్ల నర్సింలు,అ ంజలి, సిద్దన్న, మహ్మద్,నూర్ రెడ్డి, సిరాజ్, రాజు పటేల్, మహమ్మద్, సోఫియోద్దీన్, నర్సింలు, సంధ్యారాణి, మాధవి అనిత పద్మ నింగమ్మా మరియమ్మ, నాగమణి, వసంత, రాములు,చిన్ని, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం మండల కేంద్రమైన జిన్నారంలో వీవోఏలు శు క్రవారం భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ మేరకు ప్రధాన వీధుల్లో తిరుగుతూ తమ సమస్యలను వివరిస్తూ భిక్షాటన కార్యక్రమాన్ని వారు చేపట్టారు. బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ప్రతా పరెడ్డి బృందంతో పాటుగా పలువురు వీవోఏల భిక్షాటన బృందానికి సాయం అందజేశారు.

వర్రకుంటపై సమగ్ర సర్వే నిర్వహించి చర్యలు తీసుకుంటాం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



వర్రకుంటపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సమగ్ర సర్వే నిర్వహించి చర్యలు తీసుకుంటామని జిన్నారం తాసిల్దార్ దశరథ్ సింగ్ అన్నారు. శుక్రవారం ఇరిగేషన్ అధికారు లతో కలిసి సర్వే నెంబర్ 82లో గల వర్రకుంటను పరిశీలించారు. గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్టు వారు వర్రకుంటను కబ్జా చేసి విల్లాలను నిర్మిస్తున్నారని ఫిర్యాదు మేరకు పరిశీలించేందుకు వచ్చా మన్నారు. కాగా అక్కడ జరుగుతున్న పనులు నిలిపివే యాలని ఆదేశించారు. గ్రేటర్ ఇన్ ఫ్రా వారికి నోటీసులు జారీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జయప్రకాష్, సర్వేయర్ రామభద్ర, ఇరిగేషన్ ఏఈ దిలీప్, స్థానిక విఆర్ఏ నర్సింగ్ రావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

మా వర్రకుంటను మాకు చూపించండి..

వర్రకుంటను పరిశీలించడానికి వచ్చిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో బీఆర్ఎస్ నేత వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. 'మా వర్రకుంటను మాకు చూపించండి' అని విజ్ఞప్తి చేశారు. కొంతమంది కబ్జాదారులు వర్రకుంటను మాయం చేసి విల్లాలు నిర్మిస్తున్నారన్నారు. దీంతో వర్రకుంట కనబడకుండా పోయిందని.. వర్రకుంటను తమకు చూపించాలని అధికారులను డిమాండ్ చేశారు. ఇందులో మధ్య తరగతి ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసి నష్టపోతారన్నారు.వెంటనే పనులు నిలిపివే యాలని, సమగ్ర సర్వే నిర్వహించి వర్రకుంట చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్రకుంట కబ్జాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రాఘవాపూర్ పంచవటి క్షేత్రంలో నిర్వహిస్తున్న కుంభమేళా కార్యక్ర మంలో 5వరోజు తెలంగాణ రాష్ట్ర వీరశైవ జంగం అర్చక పురోహిత సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో కుంభమేళాకు విచ్చేసిన భక్తులకు చల్లటి మజ్జిగ పంపిణీ చేసినట్టు సంఘం అధ్యక్ష లు పురంతం వీరయ్య స్వామి అన్నారు. పంచవ టి క్షేత్రంలో నిరంతర చండీ హవనము మరియు ఇప్పుడు నిర్వహిస్తున్న కుంభమేళా కార్యక్రమం కనువిందుగా సాగుతున్నదన్నారు. ఈ సం దర్భంగా పంచవటి క్షేత్ర పీఠాధిపతి కాశీనాథ్ బాబాకు ధన్యవాదములు తెలిపారు. ఉపాధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి నందిశ్వర్, కోశాధికారి శైలపతి , సంయుక్త కార్యదర్శి మహేష్, పంచవటి క్షేత్రం ప్రధాన పూజారి అయ్యప్ప స్వామి,సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మడపతి మహేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎదురెదురు బైకులు ఢీ.. ఇద్దరు యువకుల మృతి

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని నస్తీపూర్ గేటు వద్ద శు క్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందా రు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ గేటు వద్ద ఎదురెదురుగా వస్తున్న బైకులు ఢీకొనడంతో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కుత్బుది న్(20), సోహెల్ తూఫాన్ వెళ్తున్నారు. పటాన్ చెరు మండలం పెద్దకంజర్ల గ్రామానికి చెందిన అయ్యన్న శంకర్(22) దౌల్తాబాద్ నుంచి తన స్వగ్రామానికి వస్తుండగా.. నస్తీపూర్ గేటు వద్ద రెండు బైక్‌లు ఢీకొన్నాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించగా.. కుత్బుద్దీన్, శంకర్‌లు మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

బ్రెయిన్ డెడ్‌తో చేనేత కూలి మృతి

అవయవ దానం చేసిన కుటుంబీకులు

నవతెలంగాణ-దుబ్బాక



బ్రెయిన్ డెడ్‌తో ఓ చేనేత కూలి మృతి చెందిన ఘటన దుబ్బాక పురపాలిక కేంద్రంలో శుక్రవారం వేకువ జామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బాక పట్టణ కేంద్రంలోని 15 వార్డుకు చెందిన మంతూరి శ్రీనివాస్ (37) వృత్తిరీత్యా చేనేత కూలి. తల్లి శంకరమ్మ భార్య లావణ్య, ఇద్దరు కూతుర్ల(నాలుగేళ్లు, ఐదు నెలలు)తో కలిసి జీవనం సాగిస్తున్నాడు. గత పది రోజుల క్రితం శ్రీనివాస్ కళ్ళు తిరిగి పడిపోవడంతో హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న క్రమంలో గురువారం గుండెపోటు, ఫిట్స్ రావడంతో బ్రెయిన్ డెడ్ అయిందని వైద్యులు చెప్పారు. దీంతో వైద్యుల విజ్ఞప్తి మేరకు శ్రీనివాస్ అవయవాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించారు. అనంతరం మృతదేహాన్ని వారు దుబ్బాకకు తీసుకొచ్చి.. శు క్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ పెద్దది క్కు మృతి చెందడంతో రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవ డానికి రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే,ఎంపీ చొరచూపాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

బైక్‌ను ఢీకొట్టిన లారీ.. మహిళా మృతి

నవతెలంగాణ-సదాశివపేట

బైక్‌ను లారీ కొట్టడంతో ఓ మహిళ మృతి చెందిన ఘటన సదాశివపేట బైపాస్ రోడ్‌లో శుక్రవారం జరిగింది. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన మన్నె శంకరయ్య, లక్ష్మమ్మ(47) దంపతులు రెండున్నర ఏం డ్లు ఉన్న వారి మనుమరాలుతో కలిసి ఏపీ 23 ఏఎం0292 అనే నెంబర్ గల బైక్ మీద సంగారెడ్డి నుంచి ప్రియదర్శిని స్పిన్నింగ్ మీల్ కాలనీలో ఉంటున్న కొడుకు దగ్గరికి వెళ్తున్నారు. ఈ క్రమంలో బైపాస్ రోడ్డు వద్ద ఏపీ 27యబి7289 అనే నెంబర్ గల లారీ వెనుక నుంచి వచ్చి వారి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో లక్ష్మమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. హరికకు తీవ్ర గాయాలు కాగా అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. వారి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ తెలిపారు.

మండలంలో 206 ఎకరాల్లో పంట నష్టం

నవతెలంగాణ-న్యాల్‌కల్

అకాల వర్షాలతో మండల వ్యాప్తంగా 206 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని మండల వ్యవసాయాధికారి లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడితే.. అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి.. పంట నష్టం వివరాలను అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపామన్నారు. మండలం లోని 186 రైతులకు సంబంధించి 206 ఎకరాల్లో పంటనష్టం జరిగిందన్నారు.

పుస్తెమెట్టెలు అందజేత

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని సోలక్పల్లి గ్రామానికి చెందిన బండమీది రాజు అనే పేదింటి యువకుడి పెళ్లికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ శుక్రవారం పుస్తె మెట్టెలు సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో సోలక్ పల్లి ఎన్ ఎం ఆర్ యువసేన నాయకులు మహేష్, శ్రీనివాసులు, వెంకటేష్‌గౌడ్, వీరభోయి శ్రీనివాస్, వీరేష్, నరసింహులు, మధు, మంచు లక్ష్మణ్, నందు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలి





నవతెలంగాణ-దుబ్బాక రూరల్

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని,దళారులను రైతులు నమ్మి మోసపోవద్దని పెద్ద చీకోడు ఎంపీటీసీ లచ్చమ్మగారి రామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం దుబ్బాక మండల పరిధిలోని అచ్చుమాయపల్లి, పర్శరాం నగర్ గ్రామాల్లో వడ్లకొనుగొలు కేంద్రాలను ఎంపీటీసీ లచమ్మగారి రాంరెడ్డి ,అచ్చుమాయపల్లి సర్పంచ్ సోమారపు స్వప్న స్వామి , పర్శారాంనగర్ ఉపసర్పంచ్ దేవరాజు,పాలకవర్గంతో కలసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ లచమ్మగారి రాంరెడ్డి మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు.అనంతరం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా వడ్లను కొనుగోలు చేసి ,ధాన్యాన్ని తొందరగా రైస్ మిల్ కి పంపాలని ఐకేపీ సిబ్బందికి ఎంపీటీసీ సూచించారు.కార్యక్రమంలో సీసీ ,ఐకేపీ సిబ్బంది పద్మ , మాజీ సర్పంచ్ ఎల్లం,కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ,మహిళలు, రైతులు,హమాలీ కార్మికులు పాల్గొన్నారు

నవ తెలంగాణ- దౌల్తాబాద్:

మండలం కేంద్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రంను స్థానిక సర్పంచ్ యాదగిరి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా జడ్పిటిసి రణం జ్యోతి అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతుల సమక్షంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతు కళ్ళల్లో సంతోషం కోసం ,రైతు క్షేమంగా ఉండాలని వారి మేలు కోసం ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో , వైస్ ఎంపీపీ అల్లిశేఖర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు రహీముద్దీన్ రైతు , చిత్తారి , నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

జేపీఎస్‌లను రెగ్యులరైజేషన్ చేయాలి

రిలే నిరాహార దీక్ష చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు..



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిద్దిపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమబద్ధీకరణ కోసం దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తున్నామని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినోద్, బాలరాజు, లతా, అనిల్, విద్యాసాగర్, చంద్రలేఖ తదితరులు పాల్గొన్నారు.

పజలకు దుర్గామాత ఆశీస్సులు ఉండాలి



నవతెలంగాణ -దౌల్తాబాద్

మండల కేంద్రంలోని దుర్గమాత ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి చెరుకు ముఖ్యంరెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, కత్తి కార్తికగౌడ్ పాల్గొన్నారు. దుర్గామాత కళ్యాణం పాల్గొని ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు మండల ప్రజలకు ఉండాలన్నారు. ఇలాంటి ఆలయాలు నిర్మించడం చేయడం వల్ల ప్రతీ ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతనతో పాటు, ఐక్యత పెంపొందుతుందన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఆలయ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆది వేణుగోపాల్, భద్రయ్య, ఆంజనేయులు గౌడ్,మద్దెల స్వామి తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

మండల విద్యాధికారి దేశి రెడ్డి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో జరిగే నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఏర్పాట్లను మండల విద్యాధికారి దేశిరెడ్డి శుక్రవారం పూర్తి చేశారు. ఆరో తరగతి ప్రవేశ పరీక్షకు శనివారం ఉదయం 11:30 గంటల నుండి 1.30 ల వరకు పరీక్ష ఉంటుందన్నారు. బాలికల పాఠశాల లో 142, బాలుర ఉన్నత పాఠశాల లో 192, రెండు పరీక్ష సెంటర్ లలో 334 విద్యార్థులు ప్రవేశ పరీక్ష కు హాజరవుతరన్నారు. బాలికల ఉన్నత పాఠశాల చీఫ్ సూపరిండేంట్ వెంకటయ్య. డిపార్మెంటల్ ఆఫీసర్ జగన్మోహన్ తో పాటు 7 మంది ఇన్విజిలేటర్ లు ఉంటారని తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాల చీఫ్ సూపరిండేంట్ శంకర్ డిపార్మెంటల్ ఆఫీసర్ చంద్రశేఖర్ , 8 మంది ఇన్విజిలేటర్స్ ప్రవేశ పరీక్ష కోసం విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట, దుబ్బాక పట్టణ , పరిసర ప్రాంత ప్రజలు ఆర్టీసీకి సంబంధించిన సూచనలు, సలహాలు, సమస్యలను తెలపడానికి నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజరు సుఖేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నామని, 9959226271 నెంబర్ కు ఫోన్ చేయాలని వినియోగదారులకు సూచించారు.

గుండె ధైర్యంతో ఉండాలి

ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్



ప్రమాదంలో పెద్ద ముప్పై తప్పిందని కుటుంబ సభ్యులంతా ధైర్యంగా ఉండాలని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల దేవేందర్ తోపాటు ఆయన కుటుంబ సభ్యులు ఇటీవల జగిత్యాల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో త్రీవంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులంతా హైదరాబాదులోని సీసీఎస్ మల్టీ స్పెషల్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. శుక్రవారం దేవేందర్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులను ప్రతాప్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు ప్రతాప్ రెడ్డి సూచించారు. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల దేవేందర్ తోపాటు కుటుంబ సభ్యులకు ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు. తీవ్ర గాయాలతో బయటపడ్డారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకపోయి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకునేలా కృషి చేస్తామన్నారు. కుటుంబ సభ్యుల అధైర్య పడద్దని ఆయన ధైర్యం చెప్పారు.దేవేందర్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు త్వరగా కోలుకోవాలని తాను భగవంతుని కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



నవ తెలంగాణ-దుబ్బాక : నవోదయ (ఆరవ తరగతిలో)ప్రవేశ పరీక్షలకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయినట్లు మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ చెప్పారు.దుబ్బాక పురపాలిక కేంద్రంలోని వివేకానంద విద్యాలయంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని ఎం ఇ ఓ ప్రభుదాస్ శుక్రవారం పరిశీలించారు. విధ్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలన్నారు.168 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు శనివారం.ఉదయం 11:30 నుండి 1:30 వరకు పరీక్ష నిర్వహించబడుతుందన్నారు.అడ్మిట్ కార్డు తో పాటు ఆధార్ కార్డును తమ వెంట తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.దుబ్బాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం గాజుల రామచంద్రం,సి ఆర్ పి నవీన్,సిబ్బంది రవి,గణేష్ ఉన్నారు.

కిరాణషాపు యజమానికి పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్ : మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన సతీష్ కిరాణం షాపు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తుంటాడు.ఇటివల విద్యుత్ షాక్ గురై షాపు పూర్తిగా దగ్ధమైయి 3లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. శుక్రవారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్,జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్‌లు సతీష్ పరామర్శిం చి, షాక్‌కు గల కారణాలను అడిగి తెలుసు కున్నారు. గ్రామ సర్పంచ్ పుట్ట మంజుల నర్సింలు, నాయకులు శేఖర్,తదితరులున్నారు.

ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

నవతెలంగాణ- గజ్వేల్ : ఇటీవల జగిత్యాల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల దేవేందర్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులను శుక్రవారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, టూరిజం శాఖ మాజీ చైర్మన్ భూపతి రెడ్డి తో కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారు చెప్పారు. కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని వారు చెప్పారు. ప్రమాదం నుండి బయటపడడమే అదృష్టంగా భావించాలన్నారు. కుటుంబ సభ్యులందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నాలు చేస్తుందని వారు చెప్పారు.

డీఎస్‌పీ స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-దుబ్బాక : దళిత శక్తి ప్రోగ్రాం (డి.ఎస్.పి) వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ చేపట్టిన 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయాలని డి.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మహారాజ్ కోరారు.శుక్రవారం దుబ్బాక ఆయన మాట్లాడుతూ,బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికార స్థాపన కోసం విశారదన్ మహారాజ్ చేపట్టిన 10వేల కిలోమీటర్ల పాదయాత్ర ఈనెల 30న హైదరా బాద్ లోని ఎల్బీనగర్ (సరూర్ నగర్ క్రీడా మైదానం)లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ తో ముగుస్తుం దన్నారు. దుబ్బాక మండలంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, ప్రజా స్వామ్య వాదులందరూ ఈ సభకు హాజరై విజయ వంతం చేయాలని కోరారు. అనిల్ మహారాజ్,స్వామి మహారాజ్, బాబు, పలువురున్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ-మిరు దొడ్డి : ఎస్సీ కార్పొరేషన్ రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గజ్జల సాయిలు, జడ్పిటిసి లక్ష్మి లింగం, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు తుమ్మల బాలరాజు అన్నారు. శుక్రవారం మీరు దొడ్డి మండలంలోని ఎస్సీ కార్పొరేషన్ రుణాల ప్రెసిడెంట్ కాపీలను ఈడి చంద్రశేఖర్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అందే విధంగా ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు లబ్ధిదారులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కురిచేస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు భూపాల్ తో పాటు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కొండపాక : కుకునూరుపల్లి మండల కేంద్రానికి చెందిన బొగ్గుల రాములు గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఈరోజు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు ఆర్థిక సాయం చేసిన వారిలో రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీ రవీందర్ 5000, ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ సద్గుణ రవీందర్ రూ.5000, మాజీ సర్పంచ్ శివ ఐలం యాదవ్ 50 కిలోల బియ్యం ,ఎంపీటీసీ భూములు గౌడ్ 50కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య, ఆత్మ కమిటీ మెంబెర్ పాల శంకర్ వార్డు మెంబర్లు కొంతం రాజు, కనకయ్య బిఆర్ఎస్ నాయకులు, గౌటి అనిల్, చిన్నరాజీగాని రాచకొండ కనకయ్య , భూరమైన నర్సింలు, కొంతం రవి పాల్గొన్నారు

మృతుల కుటుంబాలను పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట : మండలం లోని లింగపూర్ గ్రామంలో నిన్న ప్రమా దవశాత్తు కాలువలో పడి మరణించిన ఆకారం రాజవ్వ కుటుంబాన్ని శుక్రవారం దుబ్బాక నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శిం చారు.గురువారం రాత్రి మరణించిన అక్కరాజు స్వామి శవయాత్రలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శిం చారు.కుటుంబ సభ్యు లను ఓదార్చారు.అయన వెంట ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి,అక్కం స్వామి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు యెన్నం భూపాల్ రెడ్డి,జిల్లా నాయకు లు బుసా నిరంజన్ రెడ్డి, జీడిపల్లి స్వామి,వైకుం ఠం,నాగరాజు,నరేష్, కిషన్,స్వామి తదితరులు ఉన్నారు.

హొూల్ సెల్ చికెన్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ -దౌల్తాబాద్ : మండల కేంద్రమైన వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందాలని జడ్పీటీసీ రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో శ్రీనివాస హొూల్ సెల్ చికెన్ సెంటర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రణం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి ఎనిమిది సంవత్సరాలుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రహీమొద్దీన్,వైస్ ఎంపీపీ అల్లి శేఖర్ రెడ్డి,నిర్వాహకులు పాల్గొన్నారు.